http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 13 జూన్ 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## 2027 జనాభా లెక్కల తర్వాత భారత ఎన్నికల ముఖచిత్రమే మారనుందా?

- లేటెస్ట్ స్టడీ ఏం చెబుతుందంటే?
- 2027 జనాభా లెక్కల తర్వాత డీలిమిటేషన్
- లోక్‌సభ సీట్లు 543 నుంచి 824కు పెరిగే అవకాశం ఉందన్న ఆర్థికవేత్తలు
- ఓటింగ్ పెంచేందుకు కీలక సూచనలు



## ఐక్యంగా పోరాడదాం



- మోదీ సర్కార్‌పై ప్రజల్లో ఆగ్రహం
- వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమిదే విజయం: రాహుల్ గాంధీ
- వచ్చే ఎన్నికల్లో పోలింగ్ నిష్పక్షపాతంగా జరగకపోవచ్చు
- విమర్శలనే విమర్శలు మింగే నీలకంఠుడిని నేను
- ఇండియా కూటమి మీటింగ్‌లో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు



## సమ్మక్క సాగర్‌కు ఎన్‌వోసీ ఇవ్వండి

- ఛత్తీస్‌గఢ్ సీఎంకు ఉత్తమ్‌కుమార్ మరోమారు విజ్ఞప్తి
- హైదరాబాద్ వచ్చిన ఛత్తీస్‌గఢ్ సీఎంకు స్వాగతం పలికిన ఉత్తమ్
- సమ్మక్క సాగర్–తుపాకులగూడెం ప్రాజెక్టులకు ఎన్‌వోసీ ఇవ్వాలని కోరిన నీటిపారుదల శాఖా మంత్రి
- ఆ నివేదిక వచ్చాకే నిర్ణయం తీసుకుంటామన్న ఛత్తీస్‌గఢ్ సీఎం

హైదరాబాద్

సమ్మక్క సాగర్ – తుపాకులగూడెం ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి నిరభ్యంతర పత్రం ఇవ్వాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయ్?ని రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరోమారు కోరారు. హైదరాబాద్ వచ్చిన - మిగతా3లో

## ఓట్ చోరీ లేకుంటే సీట్ చోరీ మాత్రమే

# బీజేపీకి తెలుసు



- మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం వద్ద ఎటువంటి చర్చ జరగలేదు
- తెలంగాణకు వచ్చివెళ్లేందుకు, పోటీ చేసేందుకు పవన్‌కు పూర్తి స్వేచ్ఛ ఉంది : రేవంత్?రెడ్డి
- మీనాక్షి నటరాజన్ వ్యవహారంలో ఆర్వో బీజేపీ కార్యకర్తలా వ్యవహరించారన్న సీఎం?
- బీజేపీ నేతలు కిమ్ జాంగ్‌లాగే ప్రవర్తిస్తున్నారని విమర్శ
- కిమ్ లాగనే బీజేపీ నేతలు తీరు

హైదరాబాద్

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ, తెలంగాణలో పవన్ కల్యాణ్ పర్యటన, పోటీ సహా బీజేపీ నేతల తీరుపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం వద్ద ఎటువంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. తనకు హిట్లర్ స్ఫూర్తని జరుగుతున్న ప్రచారంపై స్పష్టత నిచ్చారు. ఇప్పటి వరకు బీజేపీ ఓటు చోరీ మాత్రమే చేసిందని, ఇప్పుడు సీట్ చోరీ కూడా మట్నుదలుపెట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌పై అసలు కేసే లేదన్న రేవంత్‌రెడ్డి, ఇందులో రిటర్నింగ్ అధికారి కమలం పార్టీ కార్యకర్తలా వ్యవహరించారని ఆరోపించారు. - మిగతా3లో



## మళ్లీ మొదలైన ఎల్ నినో

- ఈ వర్షాకాలంలో మరింత బలపడే ఛాన్స్ : ఐఎండీ
- పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఎల్ నినో పరిస్థితులు
- నైరుతి రుతుపవనాల కాలంలో ఇవి మరింత బలపడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ

## రైతుల ప్రయోజనాలే

# ప్రధాన లక్ష్యం



- 'వచ్చే వేసవిలోగా మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తిచేస్తాం'
- మేడిగడ్డ బ్యారేజీ పనులను పరిశీలించిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- బీఆర్ఎస్ తప్పుడు నిర్ణయాలతో బ్యారేజీలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్న ఉత్తమ్
- రైతుల ప్రయోజనాలు, ప్రాజెక్టుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్న మంత్రి

హైదరాబాద్

వచ్చే ఏడాది వేసవి నాటికి మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చేలా ప్రభుత్వం పనుల్లో వేగం పెంచింది. సాంకేతిక, హైడ్రలాజికల్ అధ్యయనాలు పూర్తి చేయడంతో పాటు సెప్టెంబర్ నాటికి పునరుద్ధరణ డిజైన్లు సిద్ధం చేయాలని భావిస్తోంది. పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పనులను పర్యవేక్షిస్తుండటంతో కాళేశ్వరం పనులు ఊపందుకున్నాయి. ఇప్పటికే కొన్ని కీలకమైనవి పూర్తికాగా మరికొన్ని పరీక్షలు శరవేగంగా సాగుతున్నాయి. కాళేశ్వరం బ్యారేజీ మరమ్మతు పనులు చకచకా సాగుతున్నాయి. గోదావరికి, ప్రాణహితకు వరద ముందుగా ప్రారంభమైతే కొన్ని పరీక్షలకు ఇబ్బంది ఉంటుందని - మిగతా3లో

## బంకుల్లో పెట్రోల్, డీజిల్ అమ్మకాలపై ఆంక్షలు

- సంక్షోభం వేళ కేంద్రం కీలక నిర్ణయం
- పశ్చిమాసియాలో అంతకంతకు ముదురుతున్న యుద్ధం
- హర్మూజ్ జలసంధి మూసివేతతో ముడి చమురు రవాణాకు ఇబ్బందులు

# చినుకు.. వణుకు

- నగరంలో కొత్తగా రోడ్డెక్కిన వాహనాలు 5.35 లక్షలు
- ఏడాది కాలంలో మరింత విస్తరించిన జనావాసాలు
- కుంచించుకుపోయిన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ
- గతేడాది 18 మార్చు ట్రాఫిక్‌ను అస్తవ్యస్తం చేసిన వర్షాలు
- ఆరుసార్లు గ్రిడ్‌లాక్ దుస్థితి
- ఈసారి అదే స్థాయి వానలు కురిస్తే పరిస్థితి చేయిదాటే ప్రమాదం



హైదరాబాద్

వానాకాలం వచ్చేసింది.. మండే ఎండల నుంచి ఉపశమనం కలిగింది..కానీ, హైదరాబాద్ నగరానికి ముచ్చెమటలు పడుతున్నాయి. చినుకు రాలితే వణికిపోతోంది. గతేడాది భారీ వర్షాలతో నగరం అతలాకుతలమైన విషయం తెలిసిందే. కానీ, అదేస్థాయి వానలు ఈసారి కురిస్తే అంతకంటే ఎక్కువ ఆగమాగమయ్యే పరిస్థితి నెలకొనడమే దీనికి కారణం. నగరంలో ఏదైనా సమస్య నెలకొంటే ముందుగా అటువైపు వాహనాలను నియంత్రిస్తారు, లేకుంటే ఆ రూట్ ట్రాఫిక్‌లో చిక్కుకుంటుంది. గత ఏడాది భారీ వర్షాలు, భయంకర ట్రాఫిక్ జామ్‌లను సృష్టించిన ప్రాంతాల్లో కొత్తగా వేల సంఖ్యలో వాహనాలు వచ్చి చేరుతున్నాయి. అందుకే నగరం ఇప్పుడు వణికిపోతోంది. పైగా నగరం మరింత విస్తరించింది..కొత్త జనావాసాలు వెలిశాయి. ఇతర జిల్లాలు, ఏపీ నుంచి నగరానికి వచ్చే వాహనాల సంఖ్యా పెరిగింది. - మిగతా3లో

## నీట్ రీ ఎగ్జామ్‌లో మార్పులు

- రఫ్ వర్క్ పేజీల రెట్టింపు
- సమయాన్ని పెంచిన ఎన్‌టీఏ
- పరీక్ష ప్రారంభానికి ముందు, ముగిసిన తర్వాత ఇన్విజిలేషన్ ప్రక్రియకు పెంచిన సమయం ఉపయోగపడుతుందని వెల్లడి
- రఫ్ వర్క్ కోసం ఇచ్చే పేజీలను రెట్టింపు చేసినట్లు వివరణ



# 2027 జనాభా లెక్కల తర్వాత భారత ఎన్నికల ముఖచిత్రమే మారనుందా?

దాదాపు 50 ఏళ్ల తర్వాత భారత ఎన్నికల వ్యవస్థలో అతిపెద్ద మార్పులకు తెరలేచే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2027 జనాభా లెక్కల అనంతరం చేపట్టే డీలిమిటేషన్ ప్రక్రియ (నియోజకవర్గాల పునర్విభజన) దేశ రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేసే అవకాశం ఉందని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో పాటు పార్లమెంటు సీట్ల సంఖ్య కూడా భారీగా పెరగొచ్చని పరిశోధకులు అంచనా వేస్తున్నారు. ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి (జూుజ-ూవీ) కోసం ప్రముఖ ఆర్థిక వేత్తలు షమికా రవి, ముదిత్ కపూర్ ఈ స్టడీ చేశారు. ఈ అధ్యయనం ప్రకారం- డీలిమిటేషన్‌ను కేవలం జనాభా ఆధారంగానే కాకుండా పట్టణీకరణ, భాషా వైవిధ్యం వంటి అంశాల్ని పరిగణనలోకి తీసుకొని నిర్వహిస్తే అప్పుడు ఓటర్ల భాగస్వామ్యం కూడా భారీగా పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.




### డీలిమిటేషన్ అంటే ఏంటి?

జనాభా మార్పులకు అనుగుణంగా పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దుల్ని పునర్నిర్మించడమే డీలిమిటేషన్. ప్రస్తుతం రాష్ట్రాల వారీగా లోక్‌సభ సీట్ల కేటాయింపు 1976లో జరిగిన 42వ రాజ్యాంగ సవరణ నుంచి యథాతథంగా కొనసాగుతోంది. 2001 జనాభా లెక్కల తర్వాత నియోజకవర్గాల సరిహద్దులు మారినా, రాష్ట్రాలకు కేటాయించిన సీట్ల సంఖ్య మాత్రం మారలేదు. 2026 తర్వాత జరిగే తొలి జనాభా లెక్కల ఆధారంగా చేపట్టే డీలిమిటేషన్‌తో దాదాపుగా 50 ఏళ్ల తర్వాత సీట్ల కేటాయింపును పునర్‌పరిశీలించే అవకాశం ఏర్పడనుంది.

### 543 నుంచి 824 సీట్లకు

ఎకనామిస్ట్స్ స్టడీ ప్రకారం, ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ నియోజకవర్గాల్ని పునర్విభజించడం ద్వారా వాటి సంఖ్య 824కు పెరిగే అవకాశం ఉంది. ఇందుకోసం 59 నియోజకవర్గాల్ని రెండుగా విభజించడం, 111 నియోజకవర్గాల్ని మూడుగా విభజించే విధానాన్ని ప్రతిపాదించారు. ఇక్కడ హైదరాబాద్, సికింద్రాబాద్, కోల్‌కతా దక్షిణ్ వంటి మెట్రోపాలిటన్ నియోజకవర్గాలతో పాటు కొన్ని ద్వితీయ శ్రేణి పట్టణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలు కూడా పునర్విభజనకు అనుకూలంగా ఉన్నట్లు చెప్పారు. ఈ మార్పుల వల్ల జాతీయ స్థాయిలో ఓటింగ్ శాతం 0.3 నుంచి 2.3 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పరిశోధకులు అంచనా వేశారు. దీనికి అనుగుణంగా సాధారణ ఎన్నికల్లో సుమారు 90 లక్షల నుంచి 2.3 కోట్ల మంది వరకు ఓటర్ల సంఖ్య పెరుగుతుందని నివేదిక చెబుతోంది. సాధారణంగా పెద్ద నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటుందని భావిస్తుంటారు. కానీ తాజా అధ్యయనం ప్రకారం అసలు సమస్య నియోజకవర్గం పరిమాణం కాదంట. పట్టణీకరణ, ఎస్సీ- ఎస్టీ జనాభా శాతం, భాషా వైవిధ్యం వంటి అంశాలే ఓటింగ్ శాతాన్ని ఎక్కువగా ప్రభావితం చేస్తున్నట్లు తేలింది.

### పట్టణాల్లో మహిళా ఓటర్లే వెనుకంజ

ఇదే స్టడీలో మరొక ఆసక్తికర అంశం బయటికి వచ్చింది. పూర్తిగా పట్టణ ప్రాంతాల్లో నివసించే మహిళలు ఓటింగ్‌లో చాలా వెనుకబడి ఉన్నారని పరిశోధకులు గుర్తించారు. గ్రామీణ మహిళలతో పోల్చి చూస్తే పట్టణ ప్రాంతాల్లో మహిళల ఓటింగ్ శాతం సగటున 5 శాతం తక్కువగానే ఉంటున్నట్లు అంచనా వేశారు. ఇక్కడ ప్రధానంగా ఉద్యోగంలో ఒత్తిడి, ప్రయాణ భారాలు, కుటుంబ బాధ్యతలు వంటివి కారణాలుగా ఉన్నట్లు అధ్యయనం పేర్కొంది.

### ఎన్నికల సంఘానికి కీలక సూచనలు

ఓటింగ్ శాతం పెంచేందుకు ఈ ఇరువురు ఆర్థికవేత్తలు ఎన్నికల సంఘానికి పలు కీలక సూచనలు చేశారు. మెట్రో నగరాల్లో మహిళల కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాల్ని ఏర్పాటు చేయడం సహా సాయంత్రం వేళల్లో పోలింగ్ సమయాన్ని పొడగించాలని ప్రతిపాదించారు. పోలింగ్ కేంద్రాలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడం, అంగన్‌వాడీలు, స్వయం సహాయక సంఘాలు, ఆశా వర్కర్ల ద్వారా మహిళా ఓటర్లలో అవగాహన పెంపొందించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.

# ఐక్యంగా పోరాడదాం

మోదీ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న ఆగ్రహాన్ని బట్టి చూస్తే, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం ఖాయమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కానీ అసలు సమస్య ఏమిటంటే, విపక్ష కూటమి గెలవడానికి ఇక్కడ స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలు జరగవు అని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల దిల్లీలో జరిగిన ఇండియా కూటమి నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం జరిగిన ఇండియా కూటమి సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, విపక్ష నేతలు అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. "మనం కలిసికట్టుగా నిలబడి ప్రతిఘటిస్తే బీజేపీని ఓడించడం చాలా సులువు" అని పేర్కొన్నారు. వామపక్ష పార్టీలతో సహా ఇతర మిత్ర పక్షాలు కాంగ్రెస్?పై చేస్తున్న విమర్శలపై గాంధీ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఈ ప్రసంగం వీడియోను ఆయన తన ఎక్స్? ఖాతాలో పోస్టు చేశారు.

"నేను విషన్ని మింగిన నీలకంఠుడిని, నాపైగానీ, నా పార్టీపై గానీ వాళ్లు చేసే ఎలాంటి విమర్శలనైనా ముఖ్యంపై చిరునవ్వుతో స్వీకరిస్తాను. మిమ్మల్ని సంతోషపెట్టడానికి మేము ప్రయత్నిస్తాం. ఎందుకంటే మా పాత్ర మీ పాత్ర కంటే భిన్నమైనది. నేను దీనిని అహంకారంతో చెప్పడం లేదు. మీలా చాలా మంది పేర్కొన్నట్లుగా, మా పాత్ర అందరినీ ప్రేమ, ఆప్యాయతలతో ఒక్కటిగా చేర్చడం.

సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) లాంటి పార్టీలు తాము ఇప్పటి వరకు ఉపయోగించిన రాజకీయ వ్యూహాలు ఇంకా పనిచేస్తున్నాయని నమ్ముతున్నాయి. కానీ నేడు మన కూటమిలో ఒక విధమైన అయోమయం నెలకొంది. భారతదేశంలోని వ్యవస్థలు సరిగ్గా పనిచేయడానికి ఒక నిష్పక్షపాతమైన వాతావరణాన్ని కల్పించినప్పుడు మాత్రమే ఇవి పనిచేశాయి. కానీ ఇప్పుడు ఆ వాతావరణం లేదు. లీగల్ సిస్టమ్, బ్యూరోక్రసీ(అధికార యంత్రాంగం), నిఘా సంస్థలు, ఎలక్షన్ కమిషన్‌తో సహా దేశంలోని అన్ని ప్రభుత్వ సంస్థలను బీజేపీ తన నియంత్రణలో ఉంచుకుంది."



### టీఎంసీ ఊహాలోకంలో ఉంది!

ఈ సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ, బంగాల్?లో టీఎంసీ పార్టీ ఓటమికి గల కారణాలు చెప్పారు. "టీఎంసీలో నాకు చాలా మంది స్నేహితులు ఉన్నారు. ఎన్నికల్లో తాము క్లీన్ స్వీప్ చేస్తామని వారు బలంగా నమ్మారు. నేను వారితో చెబుతూనే ఉన్నాను. మీరు ఊహాలోకంలో ఉన్నారని. గుజరాత్?, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హరియాణా, మహారాష్ట్రల్లో ఏం జరిగిందో నేను కళ్లారా చూశాను. అయినప్పటికీ మీలో చాలా మంది ఇంకా నమ్మడం లేదు. మమతా బెనర్జీ తన ఎలక్షన్ చోరీ అయ్యిందని 100 శాతం కాకపోయినా, దాదాపు 90 శాతం వరకు నమ్ముతున్నారు. నా సోదరుడు తేజస్వి 40 శాతం మేర ఎలక్షన్ చోరీ జరిగిందని భావిస్తున్నారు. కానీ నేను చెబుతున్నాను వినండి. 100 శాతం ఎన్నికల చోరీ జరుగుతోంది. దయచేసి మీ మనస్సుల్లోని అనుమానాలను తొలగించుకోండి" అని రాహుల్ గాంధీ అన్నారు.

### విజయం ఇప్పటికే ఖరారైంది- కానీ!

సమీప భవిష్యత్తులో, ఇప్పటి వరకు పనిచేసిన వ్యవస్థలు ఆగిపోతాయని రాహుల్ వ్యాఖ్యానించారు. ఎందుకంటే బీజేపీ, ఆర్‌ఎస్ఎస్ భారతదేశంలోని అన్ని వ్యవస్థలపై తమ పట్టును బిగిస్తున్నాయని అన్నారు. "రాజకీయ పార్టీలు పనిచేయకపోతే, మరి ఏది పనిచేస్తుంది కచ్చితంగా ప్రతిఘటన పనిచేస్తుంది. నేను నా సొంత కళ్లతో చూశాను. నేను ఈ దేశవ్యాప్తంగా 4వేల కి.మీ నడిచాను. ప్రతిఘటన కచ్చితంగా పనిచేస్తుంది" అని రాహుల్ పేర్కొన్నారు.

"ఇకపై మనం ఒకరితో ఒకరు పోరాడుకోకూడదు. మీడియా మనపై దాడి చేయడానికి అవకాశం ఇవ్వకూడదు. తదుపరి ఎన్నికల్లో గెలవడమే పెద్ద సవాల్ అని మీరు అనుకుంటున్నారు. కానీ వచ్చే ఎన్నికల్లో విజయం ఇప్పటికే ఖాయం అయ్యింది. దయచేసి అర్థం చేసుకోండి. భారత ప్రజల్లో ఎంతో ఆగ్రహం ఉంది. వాళ్లు ఇప్పటికే తమ తీర్పును ఇండియా కూటమికి అనుకూలంగా ఇచ్చేశారు. కానీ సమస్యల్లా ఆర్?ఎస్?ఎస్? ద్వారా బీజేపీ సర్కార్? వ్యవస్థలను హస్తగతం చేసుకుంది. అందువల్ల గెలవడానికి మనకు స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలు లభించవు. కాబట్టి మనం ప్రతిఘటించే మోడ్?లోకి వెళ్లాలి. సీబీఎస్ఈ, నీట్ విషయాల్లో ప్రభుత్వాన్ని ప్రతిఘటించాలి. గ్రేట్ నికోబార్‌కు వెళ్లి అక్కడ ప్రతిఘటించాలి. వాస్తవానికి ప్రతిఘటన అంటే భారత్ జోడో యాత్ర. మీరు ఉదయాన్నే లేచి నేను ఎలా ప్రతిఘటించగలను అని ప్రశ్నించుకుని, ఆ విధంగా ప్రతిఘటించాలి. అది కచ్చితంగా పనిచేస్తుంది. కనుక మన మధ్య సమన్వయం లేదని, కలసికట్టుగా పనిచేయడం లేదనే భావనను విడిచిపెట్టండి. మనం కలిసికట్టుగా ప్రతిఘటిస్తే బీజేపీని సలువుగా ఓడించగలం" అని కూటమిలోని మిత్రపక్షాలను ఉద్దేశించి రాహుల్ గాంధీ అన్నారు.

### విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాల్సిందే!

కాగా, నీట్, సీబీఎస్ఈ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఇండియా కూటమి సోమవారం డిమాండ్ చేసింది. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటు చోరీ, ఎన్నికల అక్రమాలపై సీజేఐకు లేఖ రాయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే.

# బంకుల్లో పెట్రోల్, డీజిల్ అమ్మకాలపై ఆంక్షలు

పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం వల్ల ఇంధన సరఫరా కష్టమవుతుండడంతో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పారిశ్రామిక, వాణిజ్య, సంస్థాగత వినియోగదారులు పెట్రోల్ పంపుల నుంచి పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయకుండా నిషేధం విధించింది. బదులుగా వారి అవసరాల కోసం ఇంధనాన్ని బల్క్ అమ్మకపు కేంద్రాల నుంచి పొందాలని సూచించింది. ఈ ఆంక్షలు 90 రోజుల వరకు అమల్లోకి ఉంటుందని పేర్కొంది. ఒక వాహనానికి రోజుకు 200 లీటర్ల కంటే ఎక్కువ ఇంధనం నింపవద్దని రిటైల్ అవుట్‌లెట్ల యాజమాన్యానికి ఆదేశాలిచ్చింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది.

### డీజిల్‌కు పెరిగిన డిమాండ్

ధరల వ్యత్యాసం కారణంగా బల్క్ వినియోగదారులు పెట్రోల్ పంపుల నుంచి ఇంధనాన్ని కొనుగోలు చేయడం ప్రారంభించడంతో కొన్ని ప్రాంతాలలో డీజిల్‌కు అసాధారణ డిమాండ్ పెరిగింది. దీంతో దేశ రాజధాని దిల్లీలోని పెట్రోల్ పంపుల వద్ద లీటరు డీజిల్ ధర రూ. 95.20 కాగా, బల్క్ సరఫరాదారుల వద్ద లీటర్ డీజిల్ ధర రూ. 134.50గా ఉంది. ఈ నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ అమ్మకాలపై కేంద్రం ఈ ఆంక్షలు విధించింది.

### ప్రభుత్వ రంగ బంకుల్లో పెరిగిన సేల్స్

పశ్చిమాసియా సంక్షోభం తరువాత పెరిగిన ఇంధన ధరల నుంచి సాధారణ వినియోగదారులను కాపాడటానికి ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు రిటైల్ ధరలను సర్దుబాటు చేయడంతో ఈ వ్యత్యాసం ఏర్పడింది. టెలికాం టవర్లు, విద్యుత్ ఉత్పత్తి, ఇతర ఫీడ్‌స్టాక్ అవసరాల కోసం డీజిల్‌ను ఉపయోగించే పరిశ్రమలు వంటి బల్క్ వినియోగదారులకు మార్కెట్ ధర వసూలు చేస్తుండగా, రిటైల్ అవుట్‌లెట్ల వద్ద ధరలు ఉత్పత్తి వ్యయం కంటే చాలా తక్కువగా ఉన్నాయి. ధరలలోని ఈ వ్యత్యాసం వల్ల పెట్రోల్, డీజిల్‌ను అధిక రేట్లుకు విక్రయించే ప్రైవేట్ రంగ అవుట్‌లెట్లలో అమ్మకాలు తగ్గిపోయాయి. ప్రభుత్వ రంగ సంస్థల పెట్రోల్ పంపుల్లో అమ్మకాలు పెరిగాయి.

కాగా మే నెలలో మూడు ప్రభుత్వ రంగ సంస్థలైన ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్‌లో పెట్రోల్ అమ్మకాలు 4.8 శాతం, డీజిల్ అమ్మకాలు 6.4 శాతం మేర పెరిగాయి. ఈ క్రమంలో రిటైల్ సరఫరాకు అంతరాయం కలగకుండా ఉండేందుకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. పరిశ్రమలు, వాణిజ్య అవసరాల కోసం వినియోగదారులు రిటైల్ పెట్రోల్ బంకుల్లో ఇంధనం కొనుగోలు చేయకుండా నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. బల్క్ సప్లయ్ చైన్‌ల నుంచే వారు పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయాలని వెల్లడించింది. అంతేగాకుండా పెట్రోల్ బంకుల వద్ద ఒక వాహనానికి లేదా ఒక కస్టమర్‌కు రోజుకు 200 లీటర్లకు మించి డీజిల్‌ను విక్రయించొద్దని ఆదేశాలిచ్చింది. ఈ డీజిల్‌ను పునర్‌విక్రయించకూడదని స్పష్టం చేసింది. ఈ ఆదేశాలు తొలుత 90 రోజుల వరకు అమల్లో ఉంటాయని చెప్పింది. అవసరమైతే పరిస్థితిని బట్టి పొడిగిస్తామని ప్రకటించింది. ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలను ప్రభావితం చేస్తున్న ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితి కారణంగా ఈ చర్య అవసరమైం దని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ పరిస్థితి అంతర్జాతీయ పెట్రోలియం సరఫరా గొలుసులు, షిప్పింగ్ లాజిస్టిక్స్, పెట్రోలియం ఉత్పత్తుల లభ్యతపై ప్రతికూల ప్రభావం చూపిందని స్పష్టం చేసింది. ఇంధన నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, అనధికారిక సేకరణ, మళ్లింపు వంటి విషయానికి సంబంధించిన ఈ ఉత్తర్వును అమలు చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది.

## మళ్లీ మొదలైన ఎల్ నినో



పసిఫిక్ మహాసముద్రంలో భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న ప్రాంతంలో ప్రస్తుతం ఎల్ నినో పరిస్థితులు ఉన్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శుక్రవారం తెలిపింది. రానున్న వర్షాకాలం(నైరుతి రుతుపవనాల కాలం)లో ఇది మరింత బలపడే అవకాశం ఉందని పేర్కొంది. ఐఎండీ తన జూన్ 2026 ఎన్సో (ఈఎన్ఎస్ఓ), ఇండియన్ ఓషన్ డైపోల్ (ఐఓడీ) బులెటిన్‌లో ఈ వివరాలు వెల్లడించింది. పసిఫిక్ మహాసముద్ర మధ్య, తూర్పు ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరిగాయని, ఇవి ఎల్ నినో ఏర్పడడానికి కావాల్సిన స్థాయిని దాటిపోయాయని పేర్కొంది. దీనికనుగుణంగానే వాతావరణంలో కూడా మార్పులు వచ్చాయని తెలిపింది. సముద్రం, గాలి కలిసి పనిచేసే తీరును బట్టి చూస్తే, ప్రస్తుతం భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఎల్ నినో లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని భారత వాతావరణ శాఖ పేర్కొంది. 'మాన్‌సూన్ మిషన్ కపుల్డ్ ఫోర్?కాస్ట్ సిస్టమ్' అంచనాల ప్రకారం, ఈ వర్షాకంలో ఎల్ నినో పరిస్థితులు ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలిపింది. వాస్తవానికి 2026 జూన్?లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు ఈ పరిమితిని దాటేశాయని ఐఎంపీ తన బులెటిన్?లో పేర్కొంది. ఈ వాతావరణ మార్పును కొలిచే 'నినో 3.4 ఇండెక్స్' మూడు నెలల సగటు ఉష్ణోగ్రత ం0.5సీ కంటే పైకి రికార్డ్ అయ్యిందని తెలిపింది. ఇది ఎల్ నినో ప్రారంభమైంది అనడానికి సంకేతమని స్పష్టం చేసింది. అంతేకాదు సముద్ర పైభాగంలోనే కాకుండా, లోపలి పొరల్లోనూ ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని, రానున్న నెలల్లో ఈ వేడి నీరు పైకి వచ్చి ఎల్ నినోను మరింత బలోపేతం చేస్తుందని ఐఎండీ గుర్తించింది.

### భారత్‌పై ఈ ఎల్ నినో ప్రభావం ఎంత?

ఎల్ నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలో వేడి పెరడం వల్ల వచ్చే ఒక సహజమైన వాతావరణ మార్పు. భారతదేశానికి సంబంధించి చూసుకుంటే, 2000వ సంవత్సరం తర్వాత అంటే 2002, 2009, 2015, 2023లో ఎల్ నినో తరహా వాతావరణ మార్పులు వచ్చాయి. సాధారణంగా ఈ ఎల్ నినో సమయంలో దేశంలో రుతుపవనాలు బలహీనపడడం, తక్కువ వర్షాలు కురవడం, ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడం, వర్షాలు లేకుండా పొడి వాతావరణం ఏర్పడడం లాంటివి జరుగుతుంటాయి. మరీ ముఖ్యంగా కొన్ని సంవత్సరాలపాటు కరవు వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. అయితే భారతదేశ వర్షపాతాన్ని కేవలం ఎల్ నినో ఒక్కటే ప్రభావితం చేయదని ఐఎండీ స్పష్టం చేసింది. ప్రస్తుతం హిందూ మహాసముద్రంలో 'ఇండియన్ ఓషన్ డైపోల్' (ఐఓడీ) సాధారణ స్థితిలోనే ఉందని తెలిపింది. అందువల్ల ఎల్? నినో ప్రభావాన్ని తగ్గించడంలో, పెంచడంలో దీని పాత్ర చాలా పరిమితం అని పేర్కొంది. పసిఫిక్ మహాసముద్రంలో మారుతున్న పరిస్థితులను తాము నిరంతరం గమనిస్తూ, ప్రతి నెలా తాజా సమాచారాన్ని అందిస్తామని ఐఎండీ పేర్కొంది.

### ఎల్ నినో ఏర్పడినప్పుడు ఏం జరుగుతుంది?

సాధారణంగా తీవ్రమైన ఎల్ నినో ఏర్పడినప్పుడు, ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో భిన్నమైన పరిస్థితులు తలెత్తుతాయి. దక్షిణ అమెరికా, ఆగ్నేయాసియా, ఆస్ట్రేలియాలోని చాలా ప్రాంతాల్లో తీవ్రమైన కరువు, కార్చిచ్చులు వస్తాయి. అదే సమయంలో అమెరికాలోని దక్షిణ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసి వరదలు ముంచెత్తుతాయి. ముఖ్యంగా భారత్ విషయానికొస్తే, ఎల్ నినో కారణంగా రుతుపవనాలు తీవ్రంగా బలహీనపడతాయి. దీనివల్ల వర్షపాతం తగ్గిపోతుంది. ఈ పరిణామాల వల్ల ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ రంగం కుదేలై పంట దిగుబడులు తగ్గిపోతాయి. ఆహార ధరలు ఆకాశాన్ని తాకుతాయి. సప్లై చైన్ దెబ్బతిని, ఆర్థిక వ్యవస్థలకు లక్షల కోట్ల నష్టం వాటిల్లుతుందని నిపుణులు చెబుతున్నారు. మనిషి సృష్టిస్తున్న వాతావరణ మార్పులకు, ప్రకృతి సహజ సిద్ధంగా ఏర్పడే ఈ ఎల్ నినో కలిస్తే ఎలాంటి విపత్తులు వస్తాయోనని శాస్త్రవేత్తలు భయపడుతున్నారు. ఈ ఎల్ నినో దెబ్బకి వచ్చే 2027 సంవత్సరం చరిత్రలోనే అత్యంత వేడి సంవత్సరంగా రికార్డు సృష్టించే అవకాశం ఉంది.

## నీట్ రీ ఎగ్జామ్‌లో మార్పులు



వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించనున్న నీట్ రీ ఎగ్జామ్ 2026లో జాతీయ పరీక్షల సంస్థ-చీూా కొన్ని మార్పులు చేసింది. ఈ నెల 21న దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష జరగనుండగా విద్యార్థుల సౌకర్యార్థం సమయాన్ని మరో 15 నిమిషాలు పొడిగించింది. ఈ నెల 21 మధ్యాహ్నం 2గంటల నుంచి 5 గంటల 15 నిమిషాల వరకూ పరీక్ష జరుగుతుందని చీూా ప్రకటించింది. మొత్తంగా ఈ పరీక్ష 195 నిమిషాల పాటు జరగనుంది. పరీక్ష ప్రారంభానికి ముందు, ముగిసిన తర్వాత ఇన్విజిలేషన్ ప్రక్రియకు పెంచిన సమయం ఉపయోగపడుతుందని తెలిపింది. అభ్యర్థుల నుంచి గత కొన్నేళ్లుగా వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే ఈ మార్పులు చేశామని చీూా తెలిపింది. రఫ్ వర్క్ కోసం ఇచ్చే పేజీలను రెట్టింపు చేసినట్లు వెల్లడించింది. ప్రశ్నపత్రం బుక్‌లెట్‌లో రఫ్ వర్క్ కోసం ఇప్పటివరకూ రెండు పేజీలు ఇస్తుండగా ఈసారి 4 పేజీలు ఇవ్వనున్నట్లు చీూా పేర్కొంది. ఎడమచేతి వాటం ఉన్న విద్యార్థులకు ఉపయోగపడేలా ప్రశ్నపత్రం మొదట్లో, చివరిలో రెండేసి రఫ్ పేపర్లను ఏర్పాటు చేసినట్లు వివరించింది. గతంలో, రఫ్ వర్క్ పేజీలు కేవలం ప్రశ్నపత్రం బుక్‌లెట్ చివరలో మాత్రమే ఉండేవి. సవరించిన విధానం ప్రకారం, సూచనల పేజీ తర్వాత వెంటనే రెండు రఫ్ వర్క్ పేజీలు ఉంటాయి, అలాగే మరో రెండు అదనపు పేజీలు బుక్‌లెట్ చివరలో ఉంటాయి. ఈ కొత్త విధానం ప్రశ్నపత్రం ఇంగ్లీష్, ప్రాంతీయ భాషా వెర్షన్లు రెండింటిలోనూ ప్రవేశపెట్టారు.

"పరీక్ష ప్రారంభం, ముగింపులో ఉండే ఇన్విజిలేషన్ ప్రక్రియ (ఉదాహరణకు సంతకాలు చేయడం వంటివి) తమ అసలు పని సమయాన్ని తగ్గిస్తున్నాయని అభ్యర్థులు గతంలో భావించేవారు. ఆ సమయాన్ని కూడా పరిగణనలోకి తీసుకునేలా సమయ వ్యవధిని రూపొందించాం. ఈ ప్రక్రియలతో సహా మొత్తం సమయాన్ని 195 నిమిషాలుగా నిర్ణయించాం. అభ్యర్థులు లెక్కలు, విశ్లేషణలు చేసుకోవడానికి వీలుగా ప్రశ్నపత్రం బుక్‌లెట్‌లో రఫ్-వర్క్ కోసం కేటాయించిన పేజీల సంఖ్యను రెండు పేజీల నుంచి నాలుగు పేజీలకు పెంచాం. ఇప్పుడు బుక్‌లెట్‌లో ముందు, వెనుక భాగాల్లో రఫ్-వర్క్ పేజీలు అందుబాటులో ఉంటాయి. దీనివల్ల ప్రతి అభ్యర్థి సౌకర్యవంతంగా పరీక్ష రాయవచ్చు. ముఖ్యంగా మొత్తం అభ్యర్థుల్లో దాదాపు 10శాతం మంది ఉండే ఎడమ చేతి వాటం అభ్యర్థులకు ఇది ఎంతో సహాయపడుతుంది." "పరీక్షా విధానంలో చేసే చిన్న, ఆలోచనాత్మకమైన మార్పులు కూడా అత్యంత కీలకమైన పరీక్షా సమయంలో అభ్యర్థి సౌకర్యంలో గణనీయమైన మార్పును తీసుకురాగలవు. చీజుజు (ఖ+) 2026 పరీక్షను పారదర్శకంగా, సురక్షితంగా అభ్యర్థులకు అనుకూలమైన రీతిలో నిర్వహించడానికి, అలాగే ఈ పరీక్షకు హాజరయ్యే లక్షలాది మంది ఆశావహుల కోసం పరీక్షా విధానాన్ని నిరంతరం మెరుగుపరచడానికి తమకున్న నిబద్ధతను చీూా పునరుద్ఘాటించింది." అని ఆ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రతి సంవత్సరం పరీక్షకు హాజరయ్యే లక్షలాది మంది ఆశావహుల కోసం పరీక్షా అనుభవాన్ని మెరుగుపరచడం కొనసాగిస్తామని ఏజెన్సీ చెప్పింది. వాస్తవానికి మే 3న నీట్ జరగ్గా పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం తీవ్ర దుమారం సృష్టించింది. దీంతో ఎన్‌టీఏ పనితీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ప్రశ్నపత్రం లీకేజీ కారణంగా దానిని రద్దుచేసి, జూన్ 21న మళ్లీ నిర్వహిస్తోంది. ఈ క్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధరేంద్ర ప్రధాన్? రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్? చేశాయి. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేసు నమోదు చేసిన సీబీఐ ప్రస్తుతం దర్యాప్తు కొనసాగిస్తోంది.

# చినుకు.. వణుకు

-మొదటిపేజీ తరువాయి

రోడ్లు మరింత కుంచించుకుపోయాయి.. అదనంగా ప్రత్యామ్నాయ దారులేవీ అందుబాటులోకి రాలేదు. అందుకే ఇప్పుడు నగరానికి ముచ్చెమటలు పడుతున్నాయి.

**వాహన వరద.. నాలుగో స్థానంలో హైదరాబాద్**

దేశంలో ఎక్కువ వాహనాలు అమ్ముడవుతున్న నగరాల జాబితాలో హైదరాబాద్ నాలుగో స్థానంలో ఉంది. గత వానాకాలం ముగిసిన తర్వాత నగరంలో ఏకంగా 5,35 లక్షల వాహనాలు రోడ్డెకెక్కాయి. దీంతో నగరంలో మొత్తం వాహనాల సంఖ్య 90 లక్షలకు చేరువైంది. ఇప్పుడు ఇదే భాగ్యనగర గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది. గతేడాది నాటికి ఉన్న వాహనాలకు తగ్గ రోడ్డు నెట్‌వర్క్ హైదరాబాద్‌కు లేదు. వాణిజ్య ప్రాంతాల విస్తరణ మీద నగరంలో ఎక్కడా నియంత్రణ లేదు. వాణిజ్య సముదాయాల నిర్మాణానికి అనుమతులిచ్చే విషయంలో ప్రణాళిక అంటూ లేని దుస్థితి. ఆయా ప్రాంతాలో పార్కింగ్ వ్యవస్థ లోపభూయిష్టంగా ఉంది. ఈ తరుణంలో కొత్తగా లక్షల వాహనాలు రోడ్డెక్కితే పరిస్థితి భయంకరంగా మారబోతోంది. ఇప్పుడు భారీ వర్షాలు కురిస్తే చాలా ప్రాంతాల్లో గంటలతరబడి ట్రాఫిక్‌లో బంధీ కావాల్సిందే. ఈనెల 9న భారీ వర్షంతో ఈసారి తొలకరి పలకరించింది. నాలెడ్జి సిటీ, కొండాపూర్, ఐకియా జంక్షన్, మాదాపూర్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, రాయదుర్గం, మెహిదీపట్నం, సచివాలయం, ముషీరాబాద్, పాతనగరం... ఇలా ప్రధాన ప్రాంతాలు సాయంత్రం మూడు గంటలపాటు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయాయి. కేవలం 4--5 సెంటీమీటర్ల మేర కురిసిన ఈ వాన 30 శాతం నగరాన్ని ట్రాఫిక్ పద్మవ్యూహంలోకి నెట్టేసింది. మరి వరుస పెట్టి 10 సెం.మీ. మేర వాన కురిస్తే నగరం రోజు మొత్తం స్తంభించాల్సిందే.

**గతేడాది అనుభవాలేంటి..?**

గత సంవత్సరం భారీ వర్షాలు కురిశాయి. కేవలం గంట సమయంలోనే 10 సెం.మీ. వాన కురిసిన దాఖలాలు ఉండటంతో మెరుపు వరదలు సంభవించాయి. గత సీజన్‌లో మొత్తం 18 మార్లు నగరం ట్రాఫిక్‌లో బంధీ కాగా, అరడజను పర్యాయాలు గ్రిడ్‌లాక్ పరిస్థితి నెలకొంది. యావత్ నగరం గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లతో నరకం అనుభవించాల్సి వచ్చింది.

ఏప్రిల్ 3--4,(ప్రీ--మాన్సూన్): జడివాన బీభత్సం సృష్టించింది. గంటపాటు కురిసి భారీ వృక్షాలను కూడా కూకటి వేళ్లతో పెకిలించేసింది. ఫలితం నగరం మొత్తం ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది.

ఆగస్టు మొదటి రెండు వారాల్లో ఆరు భారీ వర్షాలు కురిశాయి. వానలు నగరాన్ని ముంచెత్తాయి. ప్రధాన రోడ్లు చెరువుల్లా మారి గంటలపాటు వాహనాలు నిలిచిపోవాల్సి



వచ్చింది.

సెప్టెంబర్ 17 రాత్రి కురిసిన వాన రోడ్లను ముంచెత్తింది. ప్రాణనష్టం కూడా నెలకొంది. సెప్టెంబర్ 22న గంట పాటు ఏకబిగిన కురిసిన వానలు నగరం మొత్తాన్ని స్తంభింపజేశాయి.

తుఫాను ప్రభావంతో అక్టోబర్ 29న కురిసిన కుండపోత పీక్ గ్రిడ్‌లాక్‌గా నిలిచింది.

**ఐటీ కారిడార్‌లో మితిమీరిన కేంద్రీకరణ**

మాదాపూర్, రాయదుర్గం, కొండాపూర్, మైండ్‌స్పేస్ జంక్షన్, కోకాపేట లాంటి ఆధునిక హైదరాబాద్ ప్రాంతాల్లో అతి భారీ భవన సముదాయాలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో సగటున ఇంటికి రెండు కార్లున్నాయని తేలింది. ఉదయం, సాయంత్రం వేళల్లో వేల సంఖ్యలో వాహనాలు రోడ్డెక్కుతున్నాయి. అలాంటి సమయంలో వర్షం కురిస్తే పరిస్థితి బీభత్సంగా మారుతోంది. ఈ ఏడాది తొలి వాన ఈ ప్రాంతాలను ఆగమాగం చేసింది.

**అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థ**

ఫ్లైఓవర్లను నిర్మించే దిశగా జరిగిన ఆలోచనలో పదో వంతు కూడా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచే విషయంలో లేకపోవటమే అతి పెద్ద సమస్య. నగరంలో రెండుమూడు సెం.మీ. వానను తట్టుకునే డ్రైనేజీ వ్యవస్థ ఉంది. అంతకుమించి ఒక్క చినుకు రాలినా అతలాకుతలమే. భారీ నిర్మాణాలకు అనుమతిచ్చే ముందే ఆ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచే వ్యూహం ప్రభుత్వం వద్ద లేదు.

**ఇలా చేస్తే కొంత మెరుగు**

ఆఫీస్ వేళల్లో మార్పులు : ఐటీ కంపెనీలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆఫీసులు అన్నీ ఒకే సమయానికి కాకుండా, గంట, రెండు గంటల వ్యవధితో విడతల వారీగా లీవ్/లాగిన్ టైమింగ్స్ పెట్టాలి.

కార్ పూలింగ్ --ప్రజా రవాణా: ఒక్కరే కారులో వెళ్లకుండా నలుగురు కలిసి 'కార్ పూలింగ్'చేయడం ఇలాంటి సందర్భంలో చాలా ఉపయోగం, ఇక సిటీ బస్సులు, మెట్రో, ఎంఎంటీఎస్ రైళ్లను ఆశ్రయించే అలవాటు పెంచుకోవాల్సిందే.

నీరు నిలిచే ప్రాంతాల గుర్తింపు: నగరంలో నీరు నిలిచే 350కి పైగా ప్రధాన ప్రాంతాల్లో అత్యాధునిక మోటార్లు ఉంచి, వరద నీటిని నాలాల్లోకి పంప్ చేయాలి.

హైడ్రా, జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీస్ ఉమ్మడి కార్యాచరణ: వర్షం పడగానే రంగంలోకి దిగేలా క్షేత్రస్థాయి సిబ్బందిని జంక్షన్లలో మోహరించాలి.

వర్క్‌ఫ్రమ్ హోమ్: భారీ వర్ష సూచనలు అందిన సమయాల్లో ఎక్కువ మంది ఉద్యోగులుండే ఐటీ కంపెనీలకు ముందే సమాచారం ఇచ్చి 'వర్క్ ఫ్రమ్ హోమ్'ప్రకటించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.

రోడ్లపై గుంతల పూడ్చివేత: వీలైనంత తొందరగా రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేయాలి. అక్రమ పార్కింగులను నియంత్రించాలి. రోడ్డు ఆక్రమణలు తొలగించాలి.

రోడ్లపై ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు విసరొద్దు.. అవి డ్రైనేజీ వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. వరద నీళ్లు వేగంగా పారకుండా అడ్డుకుంటున్నాయి.

# సమ్మక్క సాగర్‌కు ఎన్‌వోసీ ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

ఛత్తీస్‌గఢ్ సీఎంకు స్వాగతం పలికిన ఉత్తమ్ సమ్మక్క సాగర్ విషయమై వినతిపత్రం అందించారు. గత సెప్టెంబర్‌లో ఛత్తీస్‌గఢ్ రాజధాని న్యూ రాయ్‌పూర్‌లో విష్ణుదేవ్ సాయ్?ని మంత్రి ఉత్తమ్ కలిశారు.

**30 వేల ఎకరాలకు కొత్తగా సాగునీరు**

సమ్మక్క సాగర్ విషయమై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయ్‌తో మంత్రి ఉత్తమ్ కుమార్ చర్చించారు. ప్రాజెక్టు కారణంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ముంపునకు గురయ్యే భూములకు 2013 భూసేకరణ చట్టం లేదా గంపగుత్తగా జీఓల ఆధారంగా ముందస్తుగా పరిహారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఉత్తమ్ వివరించారు. ఛత్తీస్‌గఢ్ అభ్యంతరాలతో ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్ర జలసంఘం ఆమోదించడం చేయడం లేదని అన్నారు. నిరభ్యంతర పత్రం ఇస్తే అనుమతి వస్తుందని తెలిపారు. 83 మీటర్ల ఎత్తుతో 6.7 టీఎంసీల సామర్థ్యంతో సమ్మక్క సాగర్ ఆనకట్ట నిర్మించనున్నారు. ఉమ్మడి నల్గొండ, వరంగల్ జిల్లాల్లో 2.64 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించడంతో పాటు రామప్ప - పాకాల లింక్‌లో 30 వేల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందించడం ప్రాజెక్టు లక్ష్యమని వెల్లడించారు.

**ఎన్వోసీ ఇవ్వాలని విజ్ఞాపన పత్రం**

బ్యారేజి బ్యాక్ వాటర్స్ కారణంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా భూపాలపట్నం తహసీల్ పరిధిలో 54 హెక్టార్లకు పైగా నదీ తీర ప్రాంతం, 19 హెక్టార్లకు పైగా ఇతర భూములు ముంపునకు గురి కానున్నాయి. ఆ రాష్ట్ర చట్టాల ప్రకారం తగిన పరిహారం ఇస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు నిరభ్యంతర పత్రం ఇచ్చేందుకు



ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి నాడు సూత్రప్రాయంగా అంగీకరించారు. తాజాగా హైదరాబాద్?కు వచ్చిన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిని కలిసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి సమ్మక్క సాగర్? ప్రాజెక్టుకు ఎన్‌వోసీ ఇవ్వాలని తెలంగాణా ప్రభుత్వం తరపున విజ్ఞాపన పత్రం సమర్పించారు.

**రైతుల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యం**

తెలంగాణ– ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మధ్య సమన్వయంతో ప్రాజెక్టు అనుమతుల ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఉత్తర తెలంగాణ రైతాంగానికి సాగునీటి భద్రత కల్పించడంలో సమ్మక్క సాగర్ ప్రాజెక్టు కీలకం అన్న ఆయన వేలాది ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. రైతుల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.

**వారి నివేదిక వచ్చిన తర్వాతే నిర్ణయం**

తెలంగాణలో తుపాకులగూడెం వద్ద నిర్మిస్తున్న సమ్మక్క సాగర్ ముంపు ప్రభావంపై ఐఐటీ రూర్కీతో అధ్యయనం చేయిస్తున్నామని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ తెలిపారు. ఐఐటీ రూర్కీ నివేదిక వచ్చిన తర్వాత ఎన్?వోసీపై నిర్ణయం తీసుకుంటామని ఆయన అన్నారు. ఎన్?వోసీ ఇవ్వాలని రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరిన విషయాన్ని చిట్‌చాట్‌లో విలేకరులు ప్రస్తావించగా విష్ణుదేవ్ సాయ్ ఈ విషయం తెలిపారు. హైదరాబాద్‌లో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నిర్వహించిన ఇన్వెస్టర్స్ కనెక్ట్ కార్యక్రమంలో విష్ణుదేవ్ సాయ్ పాల్గొన్నారు.

"తెలంగాణలో తుపాకులగూడెం వద్ద నిర్మిస్తున్న సమ్మక్క సాగర్ ముంపు ప్రభావంపై ఐఐటీ రూర్కీతో అధ్యయనం చేయిస్తున్నాం. ఐఐటీ రూర్కీ నివేదిక వచ్చిన తర్వాత ఎన్?వోసీపై నిర్ణయం తీసుకుంటాం"

**ఆ జిల్లాలకు సాగునీటి భరోసా**

సమ్మక్క ప్రాజెక్టుకు కేంద్ర జలసంఘం నుంచి తుది ఆమోదం లభించాలంటే ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్?వోసీ తప్పనిసరి. తెలంగాణలోని బీడు భూములు, ఫ్లోరైడ్ ప్రభావిత జిల్లాలైన వరంగల్, నల్గొండలలో తాగు, సాగునీటి అవసరాలు తీర్చడానికి ఈ ప్రాజెక్టు నిర్మాణం కీలకంగా వ్యవహరించనుంది. శ్రీరామసాగర్ రెండో దశ కింద 3.91 లక్షల ఎకరాల ఆయకట్టుకు దీని ద్వారా నీళ్లందుతాయి. రామప్ప–పాకాల లింక్ కాలువ కింద 26 వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందుతుంది. వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జనగామ జిల్లాలకు సాగునీటి భరోసా లభిస్తుంది. ఈ ప్రాజెక్టు కింద బ్యారేజీతో పాటు మూడు పంపు హౌస్‌లు, 90 కిలోమీటర్ల సొరంగాలు, కాలువలు కూడా ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గతంలోనే పేర్కొన్నారు.

# వెంచర్ అనుమతి కోసం రూ.లక్ష డిమాండ్.. ఎంపీడీఓ కుమారుడి సెటిల్‌మెంట్లు!

కింది స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధుల్లో పేరుకే మహిళలు పదవిలో ఉన్నా వారి వెనుక ఉండి నడిపిస్తుండేది మాత్రం పురుషులే ఉంటున్నారు! వీరు అక్రమాలు, అవినీతికి పాల్పడుతూ ప్రత్యక్షంగా దొరక్కుండా సామాన్యులను పీడిస్తుంటారు. తాజాగా ఇలాంటి ఓ షాడో అక్రమార్కుడు అధికారులతో పాటు ఏసీబీ రైడ్?లో పట్టుబడ్డాడు. మహబూబాబాద్ జిల్లా, నర్సింహులపేట మండల పరిషత్ కార్యాలయంలో ఒక వెంచర్ అనుమతి కోసం లంచం డిమాండ్ చేసి, ఆ డబ్బులు తీసుకుంటుండగా ఎంపీడీవో, ఎంపీఓతో పాటు ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన ఎంపీడీవో కుమారుడిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వరంగల్ ఏసీబీ డీఎస్పీ అధికారి తెలిపిన వివరాల ఆధారంగా పడమటిగూడెం గ్రామంలో ఓ వెంచర్ ఏర్పాటుకు సంబంధించిన అనుమతుల కోసం బాధితుడు నర్సింహులపేట మండల పరిషత్ కార్యాలయాన్ని ఆశ్రయించాడు. అయితే, ఆ వెంచర్ అనుమతి మంజూరు చేయడానికి ఎంపీడీవో పెనుగొండ రాధిక, మండల పరిషత్ అధికారి(ఎంపీఓ) కిన్నెర యాకయ్యలు సదరు బాధితుడిని లంచం డిమాండ్ చేశారు. చివరకు రూ.లక్ష భారీ మొత్తానికి డీల్ కుదుర్చుకున్నారు. ఇందుకు ఇష్టం లేని బాధితుడు ఈ విషయమై అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు.

**రూ.45వేలు తీసుకుంటూ**

బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా వ్యూహంతో ఎంపీడీవో కార్యాలయంపై రైడ్? చేశారు. బాధితుడి నుంచి ఎంపీడీఓ, ఎంపీఓలు రూ.45 వేల నగదు తీసుకుంటుండగా రెడ్? హ్యాండెడ్?గా పట్టుకున్నారు. ఇందులో ఎంపీడీవో వాటా రూ.20 వేలు, ఎంపీఓకు రూ.25 వేలుగా నిర్ణయించుకున్నారు. ఏసీబీ అధికారులు రైడ్? చేసిన అనంతరం వారి దగ్గర నుంచి డిమాండ్ చేసిన సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.

**ఆధిపత్య కుమారుడి అరెస్ట్**

ఈ అవినీతి భాగోతంలో ఎంపీడీవో రాధిక కుమారుడు నాగరాజు కీలక పాత్ర పోషించాడు. ఎంపీడీఓగా తన తల్లి బాధ్యత నిర్వహిస్తున్నా ఆమెకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాలన్నీ ఈయనే నిర్వహించినట్లు ఏసీబీ విచారణలో తేలింది. కార్యాలయంలో పరోక్షంగా ఇతడే పెత్తనం చెలాయిస్తుంటాడని వెల్లడైంది. లంచం డబ్బుల వసూళ్లలో కూడా ఇతనే మధ్యవర్తిత్వం వహించడంతో ఏసీబీ అధికారులు నాగరాజును కూడా అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి నర్సింహులపేట మండలంలోని పడమటిగూడెం గ్రామ పరిధిలో 4 ఎకరాల భూమిని కొనుగోలు చేశాడు. దాన్ని లేఅవుట్?గా మార్చుకునే క్రమంలో వెంచంలో తన స్థలం కూడా ఉందంటూ మరో వ్యక్తి ఫిర్యాదు చేశాడు. దీంతో ఆ భూమిలో సర్వే చేపట్టారు. అందులో ఫిర్యాదుదారునికి చెందిన స్థలం లేదని తేలింది. దీంతో అతడు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశాడు. దీంతో కోర్టు భూమి కొనుగోలు చేసిన వ్యక్తికి నోటీసులు జారీ చేసింది.

## ఓట్ చోరీ లేకుంటే సీట్ చోరీ మాత్రమే బీజేపీకి తెలుసు

-మొదటిపేజీ తరువాయి

బీజేపీ ఇప్పటిదాకా గాడ్సేను ఆదర్శంగా తీసుకుందని అనుకున్నామని, అయితే ఇప్పుడు ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌ను ఆదర్శంగా తీసుకుందంటూ సీఎం వ్యాఖ్యానించారు. కిమ్ లాగనే బీజేపీ నేతలు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఉత్తరకొరియాలోనూ ఎన్నికలు జరుగుతాయని, కానీ ఫలితాలు మాత్రం అధ్యక్షుడు చెప్పిన విధంగా వస్తాయన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. సంఖ్యా బలం లేకపోయినా మధ్యప్రదేశ్‌లో మూడో అభ్యర్థిని నిలబెట్టినప్పుడే బీజేపీ దుర్బుద్ధి బయటపడిందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీకి నంబర్ లేకపోయినా, పోటీలో ఎందుకు నిల్చున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో అటు ప్రజాస్వామ్య వ్యతిరేకిగా, ఇటు మహిళా వ్యతిరేకిగా బీజేపీ నిలబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివాదం నుంచి బయటపడేందుకే ఆ పార్టీ తమపై నేరపూరిత దాడికి దిగిందన్నారు. తెలంగాణలో పవన్‌కు పూర్తి స్వేచ్ఛ ఉంది : తెలంగాణకు వచ్చివెళ్లేందుకు, పోటీ చేసేందుకు జనసేన అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అయితే ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే పవన్‌పై మంత్రులు మాట్లాడారని చెప్పుకొచ్చారు. శాంతి భద్రతల కారణంతోనే పవన్ ఇటీవల తలపెట్టిన మీటింగ్‌కు అనుమతి ఇవ్వలేదని వివరించారు. ఏపీలో జగన్ సభలకు ఎందుకు అనుమతి ఇవ్వట్లేదో పవన్ చెప్పాలని డిమాండ్‌ల చేశారు. ఆంధ్రాలో చాలాసార్లు జగన్ సభలకు అనుమతి ఇవ్వలేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు.ఎప్పుడూ చెప్పలేదు : హిట్లర్ తనకు ఆదర్శమని ఎప్పుడూ చెప్పలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్నవాళ్లు ఎవరైనా హిట్లర్ ఆదర్శమని అంటారా అని ప్రశ్నించారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం వద్ద ఎటువంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు.

**కిషన్‌రెడ్డి కారణం!**

తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేటీఆర్ చెప్పినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డితో మాట్లాడి అడ్డుకున్నట్లు కేటీఆర్ ప్రకటించారని సీఎం అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డును కూడా కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారని సీఎం ఆరోపించారు. రాష్ట్రంలో పలు ప్రాజెక్టులకు నిధులు విడుదల కాకపోవడానికి కిషన్‌రెడ్డి కారణమని విమర్శించారు.

కిషన్‌రెడ్డి ఎక్కడైనా తెలంగాణకు అనుకూలంగా మాట్లాడినట్లు నిరూపించాలని సవాల్? విసిరారు. ఎవరి వద్ద తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడారో వాళ్లే తనకు చెప్పారని రేవంత్? అన్నారు. పోలవరం కోసం 4 మండలాలను ఏపీలో కలిపారని, అదేరీతిలో తెలంగాణ కోసం మహారాష్ట్ర నుంచి 1500 ఎకరాలు సాధించలేరా అని నిలదీశారు. మహారాష్ట్రను ఒప్పించే వరకు కేబినెట్‌కు రానని కిషన్‌రెడ్డి చెప్పలేరా అని ప్రశ్నించారు. తుమ్మిడిహెట్టి కోసం మహారాష్ట్ర సీఎంతో కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. తెలంగాణ కోసం ప్రధానితో కిషన్‌రెడ్డి ఒక్కసారైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీకి ఉన్న 8 మంది ఎంపీలంతా గట్టిగా అడిగితే రాష్ట్రానికి నిధులు వస్తాయి కదా అని రేవంత్?రెడ్డి అన్నారు.

## రైతుల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

అంతకుముందే పరీక్షలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టారు. కుంగిన మేడిగడ్డ బ్యారేజీతో పాటు సీపేజీ సమస్యను ఎదుర్కొన్న అన్నారం, సుందిళ్ల, బ్యారేజీల పునరుద్ధరణ, మరమ్మతులు చేపట్టడానికి పలు పరీక్షలను ఎన్?డీఎస్?ఏ సిఫార్సు చేసింది. పనులు జాప్యం చేయకుండా జూన్ ఆఖరులోగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కాంక్రీటు సాంద్రతను తెలుసుకునేందుకు చేసే క్రాస్ హోల్ సిస్మిక్ మెథడ్ పరీక్ష కూడా ఇంకా చేయాల్సి ఉంది. ఇందుకు అవసరమైన బోర్ హోల్స్ వేసే విషయమై ప్రాజెక్టు ఇంజినీర్లు ఎన్?డీఎస్?ఏ సాయం కోరగా ఎన్?డీఎస్?ఏ కేంద్ర జల సంఘానికి లేఖ రాసింది.

**జూలై తొలి వారానికి అధ్యయనాలు పూర్తి**


2027 వేసవి నాటికి పునరుద్ధరణ పనులు పూర్తిచేసి తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. మేడిగడ్డ బ్యారేజీ వద్ద జరుగుతున్న సాంకేతిక పరిశోధనలు, హైడ్రాలజికల్ అధ్యయనాలు, జియోటెక్నికల్ పరీక్షలు, పునరుద్ధరణ ప్రణాళికల పురోగతిని మంత్రి పరిశీలించారు. జులై తొలి వారానికి అన్ని అధ్యయనాలు పూర్తిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు.

**ఒక్క వర్కింగ్ సీజన్‌లోనే పనులు పూర్తి చేయాలని**

ప్రాజెక్టు అకౌంటబిలిటీ కోసం జ్యుడిషియల్ కమిషన్, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో ఎంక్వైరీ, విజిలెన్స్ కమిషన్ ఎంక్వైరీ లాంటివి చేయించామమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తమకు రాజకీయ దురుద్దేశం లేదని మరోమారు నిరూపించడానికి ఈ బ్యారేజీల పునరుద్ధరణ కార్యక్రమం మొదలు పెట్టామని వెల్లడించారు. ఎన్‌డీఎస్ఏ ఎన్ని టెస్టులు చేయమని చెప్పిందో వాటన్నింటినీ నిర్వహించి ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఈ సంవత్సరం నవంబరు, డిసెంబరులో పనులు మొదలు పెట్టి కేవలం ఒక్క వర్కింగ్ సీజన్‌లోనే పనులు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2027 వేసవి కాలంలో పనులు పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నామని వెల్లడించారు. "ప్రాజెక్టు అకౌంటబిలిటీ కోసం జ్యుడిషియల్ కమిషన్, నేషనల్? డ్యామ్? సేఫ్టీ అథారిటీతో ఎంక్వైరీ, విజిలెన్స్? కమిషన్? ఎంక్వైరీ లాంటివి చేయించాం. మాకు రాజకీయ దురుద్దేశం లేదని మరోమారు నిరూపించడానికి ఈ బ్యారేజీల పునరుద్ధరణ కార్యక్రమం మొదలు పెట్టాం. ఎన్?డీఎస్?ఏ అన్ని టెస్టులు చేయమని చెప్పిందో వాటన్నింటినీ నిర్వహించి ముందుకు పోతున్నాం. నవంబరు, డిసెంబరులో పనులు మొదలు పెట్టి ఒక్క వర్కింగ్? సీజన్?లోనే పనులు పూర్తి చేయాలని నిర్ణయించాం. 2027 వేసవి కాలంలో పనులు పూర్తి చేయాలనే టార్గెట్? పెట్టుకున్నాం" – ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి

బీఆర్?ఎస్? తప్పుడు నిర్ణయాలు, నిర్మాణ లోపాల కారణంగానే మేడిగడ్డతో పాటు ఇతర బ్యారేజీలు తీవ్రంగా దెబ్బతిన్నాయని మంత్రి ఉత్తమ్ విమర్శించారు. భవిష్యత్తులో ఈ తరహా నష్టం పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నామన్న ఉత్తమ్ రైతుల ప్రయోజనాలు, ప్రాజెక్టుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షాలు సీఎం రేవంత్ రెడ్డి విమానం దారి మళ్లింపు



హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఈ కారణంగా సీఎం రేవంత్? రెడ్డి ప్రయాణిస్తున్న విమానం దారి మళ్లించాల్సి వచ్చింది. ఢిల్లీ నుంచి శంషాబాద్ వస్తున్న విమానాన్ని హైదరాబాద్‌లో ప్రతికూల వాతావరణం కారణంగా బెంగళూరుకు డైవర్ట్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సాయంత్రం 6.30 గంటలకు ఢిల్లీ నుంచి ఇండిగో విమానంలో బయలుదేరారు. హైదరాబాద్‌లో భారీ వర్షాల కారణంగా ప్రతికూల పరిస్థితులు ఏర్పడింది. దీంతో విమానాన్ని బెంగళూరుకు మళ్లించారు.

**రహదారిపైకి భారీగా వరదనీరు**

నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుసింది. చందానగర్, జేఎన్టీయూ, జీడిమెట్ల, అమీర్‌పేట, జూబ్లీహిల్స్, నాంపల్లి, అబిడ్స్, బషీర్‌బాగ్, మియాపూర్, కేపీహెచ్‌బీ, సనత్‌నగర్, బోరబండ, పంజాగుట్ట, కోఠి, మలక్‌పేట, సరూర్‌నగర్, చంపాపేట, నారాయణగూడ ప్రాంతాల్లో వర్షం కురుసింది. నగరంలోని అనేక ప్రాంతాల్లో ఈదురుగాలులు వీస్తున్నాయి. వర్షం కారణంగా అనేక చోట్ల ప్రధాన రహదారిపైకి భారీగా వరదనీరు చేరుతోంది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది.

**పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం**

నగరంలో పలు చోట్ల ఈదురు గాలులతో కూడిన వానల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్? సరఫరాకు అంతరాయం కలిగింది. మన్సూరాబాద్‌లో ఈదురుగాలుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. హిమాయత్‌నగర్, అఫ్జల్‌గంజ్, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. బాలానగర్, జగద్గిరిగుట్ట, చింతల్, జీడిమెట్ల, సుచిత్ర, బహదూర్‌పల్లి, గండిమైసమ్మ, మల్లంపేట, కొంపల్లిలో ప్రాంతాల్లో వర్షం కురిసింది. మియాపూర్, లింగంపల్లి, మదీనాగూడ, కూకట్‌పల్లి, జేఎన్టీయూ, నిజాంపేట్, హైదర్‌నగర్, ప్రగతినగర్, బాచుపల్లి, కేపీహెచ్‌బీ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, యూసఫ్‌గూడ, మధురానగర్ ప్రాంతాల్లో వాన కురిసింది.

# సంపాదకీయం

## ప్రమాదకరంగా మారుతున్న ఫెర్టిలిటీ రేటు

ఇటీవల ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ భారత్‌పై మరోసారి దృష్టి సారించారు. భారత్‌లో జనన రేటు రీప్లేస్‌మెంట్ లెవల్ కంటే తగ్గిపోయింది. చదువుకున్న, అత్యంత విద్యావంతులైన వర్గాల్లో ఇది చాలా సంవత్సరాలుగా జరుగుతోంది అని హెచ్చరించారు. 2024లో విడుదలైన లేటెస్ట్ సాంపుల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (ఎస్ఆర్ఎస్) నివేదిక ప్రకారం భారతదేశ టోటల్ ఫర్టిలిటీ రేటు (టీఎఫ్ఆర్) 1.9కి పడిపోయింది. ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన 2.1 కంటే స్పష్టంగా తక్కువ.నాలుగైదు దశాబ్దాల క్రితం జనాభా గణనీయంగా పెరిగింది. "జనాభా బాంబు" అని ప్రపంచం భయపడిన భారత్ ఇప్పుడు జనాభా తగ్గుదల వైపు వేగంగా పయనిస్తోంది. ఇది మన సమాజం, ఆర్థిక వ్యవస్థ, భవిష్యత్ రూపురేఖలను పూర్తిగా మార్చగల ఒక మహత్తరమైన మలుపు.1950?60లలో భారత్ ఫర్టిలిటీ రేటు 5.5 నుంచి 6 వరకు ఉండేది. అధిక మరణాల రేటు, వైద్య సదుపాయాల కొరత, వ్యవసాయ ఆధారిత జీవనం, ఉమ్మడి కుటుంబాలు, కుమారుడు సంతానం కోసం అనవసరమైన గర్భాలు ఇవన్నీ పెద్ద కుటుంబాలకు దోహదపడ్డాయి. పిల్లలు కుటుంబానికి శ్రమ బలం మాత్రమే కాకుండా, వృద్ధాప్యంలో భరోసా అని భావించారు. కానీ 1990ల నుంచి సమాజం వేగంగా మారింది. మహిళల విద్య, ఉద్యోగ అవకాశాలు, నగరీకరణ, పిల్లల పెంపకం ఖర్చులు (చదువు, ఆరోగ్యం, హౌసింగ్) ఇవన్నీ చిన్న కుటుంబాల వైపు మనస్తత్వాన్ని మార్చాయి. "ఒక్కడు/ఒక్కతే చాలు" అన్న భావన సామాన్యమైంది. ఫలితంగా 2024లో టీఎఫ్ఆర్ 1.9కు పడిపోయింది.ఇక్కడే మనకు అసలు సవాలు కనిపిస్తుంది. దక్షిణాది మరియు పశ్చిమ రాష్ట్రాల్లో ఫర్టిలిటీ రేటు ఇప్పటికే చాలా తక్కువగా ఉంది (తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లు 1.4?1.7 మధ్య ఉండగా, ఢిల్లీ వంటి నగరాలు 1.2 వరకు పడిపోయాయి. అయితే బీహార్ (2.9), ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ వంటి ఆరు రాష్ట్రాలు మాత్రమే ఇంకా రీప్లేస్‌మెంట్ లెవల్‌పై ఉన్నాయి. ఈ ప్రాంతీయ అసమానత భవిష్యత్తులో రాజకీయ, ఆర్థిక, సామాజిక ఉద్రిక్తతలకు దారితీయవచ్చు.చైనా తన "ఒక్క పిల్లవాడు" విధానంతో యువ జనాభాను తగ్గించుకుంది. ఇప్పుడు అక్కడ వృద్ధుల సంఖ్య భారీగా పెరిగి, శ్రమ శక్తి తగ్గి, ఆర్థిక వ్యవస్థపై భారం పడుతోంది. జపాన్, దక్షిణ కొరియా, రష్యా వంటి దేశాలు ఇప్పటికే ఈ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. భారత్ కూడా అదే మార్గంలో నడుస్తుందని మస్క్ హెచ్చరిక. మన దేశంలో డెమోగ్రాఫిక్ డివిడెండ్ అన్న ఆశలు ఇక త్వరలో ముగియవచ్చు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడం, ఉద్యోగుల కొరత, పెన్షన్, ఆరోగ్య సంరక్షణ ఖర్చులు పెరగడం, ఒక తరం మరొక తరానికి సహాయం చేసే సామాజిక చక్రం దెబ్బతినడం ఇవన్నీ రాబోయే దశాబ్దాల్లో మన ముందు నిలబడతాయి. అయినా ఇది పూర్తి విపత్తు కాదు. ఈ తగ్గుదలను పూర్తిగా ప్రమాదంగా చూడకూడదు. ఇది మహిళల సాధికారత, విద్య, ఆర్థిక అభివృద్ధి, కుటుంబ నియంత్రణ అవగాహన వంటి సానుకూల మార్పుల ఫలితం. పిల్లల సంఖ్య తగ్గడం వల్ల ప్రతి పిల్లవాడికి మంచి పోషణ, విద్య, ఆరోగ్యం ఇవ్వడం సాధ్యపడుతోంది. గుణాత్మక జనాభా అన్న లక్ష్యం సాధ్యమవుతోంది.భారత్ ఇప్పుడు ఒక చారిత్రక మలుపు వద్ద నిలబడి ఉంది. జనాభా పెరుగుదల సమస్య నుంచి జనాభా తగ్గుదల సవాలు వైపు మారుతోంది. ఇది భయపడాల్సిన విషయం కాదు, కానీ నిర్లక్ష్యం చేయాల్సిన విషయం కూడా కాదు. సమయం ఉంది.ఫెర్టిలిటీ క్లినిక్‌ల సమాచారం ప్రకారం, ఎగ్ ఫ్రీజింగ్‌లో కీలకమైన 'ఎగ్ రిట్రీవల్ సైకిల్' ప్రక్రియకు క్లినిక్‌ను బట్టి రూ.1.2 లక్షల నుంచి రూ.3.2 లక్షల వరకు ఖర్చవుతోంది. అనంతరం అండాలను భద్రపరచడానికి ప్రతి ఏడాది రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు చెల్లించాల్సి వస్తోంది. ఖర్చు ఎక్కువైనా భవిష్యత్తులో తల్లితనాన్ని కోల్పోకూడదనే ఉద్దేశంతో మహిళలు ఈ ప్రక్రియను ఎంచుకుంటున్నారు.వైద్యుల సూచనల ప్రకారం, 25 నుంచి 32 ఏళ్ల మధ్యలో ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకోవడం ఉత్తమమని చెబుతున్నారు. 35 ఏళ్లు దాటిన తర్వాత అండాల నాణ్యత, సంఖ్య రెండూ తగ్గే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. హార్మోన్ ఇంజెక్షన్ల వల్ల కొందరిలో ఉబ్బరం, భావోద్వేగ మార్పులు, అరుదుగా అండాశయ హైపర్ స్టిమ్యులేషన్ సిండ్రోమ్ వంటి సమస్యలు రావచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే శస్త్రచికిత్స సమయంలో రక్తస్రావం, ఇన్ఫెక్షన్ల ముప్పు కూడా ఉంటుందని వెల్లడించారు.అయితే ఆధునిక విట్రిఫికేషన్ సాంకేతికత వల్ల అండాలను ఎక్కువకాలం నాణ్యత తగ్గకుండా భద్రపరచడం సాధ్యమవుతోందని వైద్యులు తెలిపారు. 25-32 ఏళ్ల మధ్య వయసులో నిల్వ చేసిన అండాలతో భవిష్యత్తులో గర్భధారణ విజయశాతం 60 నుంచి 80 శాతం వరకు ఉండొచ్చని పేర్కొన్నారు. మహిళల వయసు, అండాల నాణ్యత, శీతలీకరణ పద్ధతులు వంటి అంశాలపై ఈ విజయశాతం ఆధారపడి ఉంటుందని వివరించారు.క్యాన్సర్ వంటి వ్యాధులతో బాధపడే మహిళలు చికిత్స ప్రారంభానికి ముందే తమ అండాలను ఫ్రీజ్ చేయించుకుంటున్నారని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే కీమోథెరపీ, రేడియేషన్ వంటి చికిత్సల వల్ల సంతానోత్పత్తి సామర్థ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. మరోవైపు ఉద్యోగాలు చేసే యువతులు పెళ్లికి ముందే ఫెర్టిలిటీ నిపుణులను సంప్రదించి అండాల నిల్వపై అవగాహన పెంచుకుంటుండటం ప్రస్తుతం నగరాల్లో కొత్త ధోరణిగా మారుతో సరైన విధానాలు, సమగ్ర ఆలోచన, సమతుల్య దృక్పథంతో ఈ మార్పును అవకాశంగా మలచుకోగలిగితే మన భవిష్యత్ తరాలు మన్నించే దేశంగా మారవచ్చు. లేకపోతే, చైనా, జపాన్ మాదిరిగా ఆలస్యంగా బాధపడే దేశంగా మిగిలిపోవచ్చు. సమయం మన చేతిలో ఉంది. ఆలోచనలు మార్చుకునే సమయం ఇదే.

# గొంతెండుతున్న నగర బస్తీలు



బిందెలతో యుద్ధం, కుండలతో కొట్లాట, ట్యాంకర్ల వద్ద సిగపట్లు, కుళాయి సమీపంలో ముష్టిఘాతాలు, నీళ్లడిగితే అన్నం తినిపోగానీ నీళ్లయితే ఇవ్వలేం అనే దుస్థితి. ఇదంతా కేరాఫ్ హైదరాబాద్ నగరిలోనే కండ్లకు కనిపిస్తున్నది. తెలంగాణ రాష్ట్ర రాజధాని, ప్రపంచ ప్రసిద్ధ నగరి భాగ్యనగరంలోని బస్తీల గొంతెండిపోతున్నది. పేరుగొప్ప.. తీరు దిబ్బ అనేట్టుగా వ్యవహరిస్తున్న ప్రస్తుత కాంగ్రెస్ పాలకుల వైఖరితో కనీసం తాగునీరు దొరక్క జనం అల్లాడుతున్నారు. మసకబారిన బస్తీల పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. పొద్దంతా కాయకష్టం చేసుకుని ఇంటికొచ్చిన తర్వాత కనీసం కాళ్లు, చేతులు కడుక్కుందామన్నా నీరు లేని కొంపల్లో ఎలా బతికేది దేవుడా.. అని అటు కనిపించని దేవుడిని, ఇటు కండ్లముందు తిరుగుతున్న పాలకులను వేడుకుంటూ బతుకులెల్లదీస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు జనాలకు నిజంగా నీటి విలువ తెలియలేకుండా సరఫరా సాగింది. కేసీఆర్ మిషన్ భగీరథను ప్రతి గడపకు తీసుకెళ్లి తాగునీటి సమస్య లేకుండా సకల ఏర్పాట్లు చేశారు. నీటి సరఫరా సక్రమంగా జరిగేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించారు. అంతేకాకుండా అధికారులను పురమాయించి వ్యూహాత్మకంగా అమలుకు చొరవ చూపి జనాలకు గొంతెండకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. సమయానుకూలంగా జరిగే నీటి సరఫరాతో నీటి వృథాను అరికట్టటమే కాకుండా, పంపిణీ కార్యక్రమాన్ని బస్తీలు, కాలనీలు, అపార్ట్‌మెంట్లు అనే తేడా లేకుండా సవ్యంగా జరిగేలా చర్యలు తీసుకోవటంతో ప్రజలు గుండెల నిండా ఊపిరి పీల్చుకుని నీటి గోస లేకుండా హాయిగా ఎన్నో ఎండాకాలాలను వెళ్లదీశారు. కోటికి పైగా గల జనాభాను కడుపుల పెట్టుకుని సాదుకుంటున్న మహానగరం నేడు నీటి కరువుతో విలవిల్లాడుతున్నది. తన బిడ్డల గొంతులు ఎండిపోతుంటే ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో మాటపెగలక మౌనంగా రోదిస్తున్నది. మండువేసవిలో కడుపు నిండా నీళ్లు తాగడానికి కూడా నోచుకోని బిడ్డల దీనాన్ని చూసి హస్తం పాలకులనేమీ చేయలేక తన అసమర్థతను తానే తిట్టుకుంటూ నిశ్చేష్టురాలుగా నిలుచున్నది. సముద్రం తలాపునే ఉన్నా.. చేప దూపకేడ్సినట్టు రాష్ట్రాన్ని పాలించే పాలకులు, అపర మేధావులు, మహామహా నేతలు నిత్యం తన నీడలోనే బిజీబిజీగా గడుపుతున్నా తన పిల్లలకు తాగునీటిని ఇవ్వాలనే సోయిలేనితనాన్ని చూసి సిగ్గుపడి సైలెంట్ అయ్యింది. అపార్ట్‌మెంట్లు, కార్యాలయ సముదాయాలు, ఉన్నతంగా నివసించే ప్రముఖ ప్రాంతాలకు నీటిని సరఫరా చేయటానికి చూపించే ఉత్సాహంలో తమబోటి పేదలుండే కాలనీలకు పంపించటానికి కొంతైనా చూపితే ఎంతబాగుండునో కదా అని వేడుకొంటున్నారు. నగరమంతా నీటి కోసం మహా సంగ్రామం చేస్తున్నది. చర్లపల్లి డివిజన్ పరిధిలోని రెడ్డికాలనీ, సోనియాగాంధీ నగర్, భగవాన్ కాలనీ, మారుతి కాలనీ, సాయినగర్, కృష్ణారెడ్డినగర్, శివసాయినగర్, బీఎన్‌రెడ్డి కాలనీల్లో నీళ్ల కోసం పడిగాపులు పడుతున్నారు. ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణికాలనీ, ఖాజాబాగ్ బస్తీల్లోకి నీటి ట్యాంకర్లే దిక్కు, అవి రాకుంటే దూపతో చావాల్సిందే. బంజారాహిల్స్ పరిధిలోని బంజారాహిల్స్, తట్టిఖానా జలమండలి సెక్షన్ల పరిధిలోని బస్తీల్లో నీటి సమస్య అంతాఇంత కాదు. నందినగర్, వెంకటేశ్వరనగర్, వడ్డెర బస్తీ, లంబాడీ బస్తీ, కేఎల్ టవర్స్ తదితర ప్రాంతాల్లో సుమారు రెండునెలలుగా నీళ్ల సరఫరా లేదంటే జనం ఎంత అల్లాడుతున్నారో విశదమవుతున్నది. దాహార్తిని తట్టుకోలేకనే ప్రజలు జలమండలిని ముట్టడించిన ఘటనలూ ఎన్నో ఉన్నాయి. కొండాపూర్, మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ, కొత్తగూడ, మియాపూర్, లింగంపల్లి తదితర ప్రాంతాల్లో ఉన్న అపార్ట్ మెంట్లు, హాస్టళ్లు, కార్పొరేట్ ఆఫీసులకు ఇష్టారీతిన నీటి సరఫరా చేసే పాలకులకు బస్తీలోని జనాలకు కావాల్సిన నీటిని అందించటానికి మాత్రం మనసు రావటం లేదు. కనీస అవసరమైన నీటిని కూడా సక్రమంగా అందించలేని కాంగ్రెస్ సర్కార్ వైఫల్యం ఎక్కడికక్కడ కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. కేసీఆర్ హయాంలో పకడ్బందీ ప్రణాళికలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకున్న దాఖలాలు ఉండబట్టే తొమ్మిదిన్నరేండ్లలో జనం రోడ్డెక్కిన ఛాయలే లేవు. రేవంత్ ప్రభుత్వం జనం గోడు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న తీరుతోనే ఈ దుస్థితి దాపురించిందని భాగ్యనగర వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గొంతెండుతున్న బస్తీలకు గుక్కెడు నీళ్లు ఇచ్చి ఆదుకోవాలని వేడుకొంటున్నారు.

# భారత నౌకలపై దాడులా?



ప్రపంచానికి పీడలా పరిణమించిన అమెరికా... భారత్ వస్తున్న నౌకలపై తన ప్రతాపాన్ని చూపటం మొదలెట్టింది. మంగళవారం ఒమన్ తీరంలో 24 మందితో వెళ్లే నౌకపై క్షిపణి ప్రయోగించటంతో ముగ్గురు నావికులు మరణించారు. వారిలో ఒకరు ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన పట్నాల సురేష్ అనే చీఫ్ మెరైన్ ఇంజినీర్. అంతకుముందు రోజు సైతం భారత్‌కు వస్తున్న మరో నౌకపై ఇలాగే దాడి జరగ్గా, అందరూ క్షేమంగా బయట పడగలిగారు. ఆ రెండు నౌకలూ భారత్‌కు చెందినవని తెలిసే ఉద్దేశపూర్వకంగా దాడి చేశా రని ప్రాథమికంగా నిర్ధారణ అయింది. ఈ రెండు ఉదంతాల్లోనూ ఒమన్ సైన్యం మన నావికుల్ని ఆదుకుంది. తమ నిషేధాన్ని ధిక్కరించి ఇరాన్‌నుంచి చమురు కొనుగోలు చేసి వెళు తుండటంవల్లే దాడులు చేశామని అమెరికా సైనిక దళం పశ్చిమాసియా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కాం) అంటున్నది. ఒకపక్క భారత ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రాణ మిత్రుడని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెబుతారు. మనతో వాణిజ్య ఒప్పందం కోసం వెంపర్లాడతారు. కానీ భారత్‌కొస్తున్న వాణిజ్య నౌకలను ధ్వంసం చేస్తారు. అసలు రెండు దేశాల మధ్య కుదిరే వాణిజ్య లావాదేవీలపై, సంబంధం లేని మూడో దేశం ఆంక్షలు విధించటమేమిటి? మనం ఎవరి దగ్గర కొనాలో, కొనకూడదో చెప్పడానికి ట్రంప్ ఎవరు? దాడులు జరిగిన ప్రాంతం అమెరికాకు సరిహద్దేమీ కాదు. ఆ నౌకల గమనంవల్ల దానికి కలిగే ముప్పేమీ లేదు. అయినా ఖండాంతరాలు దాటి, వేల మైళ్లు ఈవలకొచ్చి విధినిషేధాలు పెట్టడం వింత కాదా? ఒక్క సెంట్‌కాం మాత్రమే కాదు... భూగోళమంతటా వేర్వేరు పేర్లతో అమెరికా పహారా కాస్తోంది. ఆఫ్రికాలో 'ఆఫ్రికాం', ఇండో--పసి ఫిక్‌లో 'ఇండోపాకాం', యూరప్‌లో 'ఈయూకాం', ఉత్తరమెరికాలో 'నార్త్ కాం' పేరిట సైన్యాల్ని దించి, క్షిపణులు గురిపెట్టి, యుద్ధ విమానాలు మోహరించి, అక్కడక్కడ అణు బాంబులు పోగేసి దేశాలపై పెత్తనం చలాయిస్తోంది. ఈ లక్షలాదిమంది సైన్యాన్ని పోషించటం కోసం అడ్డగోలు సుంకాలతో, వేరే దేశాలకు భారీనష్టం కలిగే వాణిజ్య ఒప్పందా లతో చెలరేగిపోతోంది. చిత్రమేమంటే... ఒక్కటంటే ఒక్క దేశం 'నీకిక్కడేం పని?' అని అమెరికాను ప్రశ్నించలేకపోతోంది. తాజా దాడుల తర్వాత మన దేశం గట్టిగా స్పందించింది. అమెరికా చార్జ్ డీ ఎఫైర్స్ జాసన్ మీక్స్‌ను పిలిపించి, 'దౌత్యపరమైన నిరసన' తెలిపింది. అందరూ ముక్తకంఠంతో నిరసిస్తేనే ఈ దుర్మార్గం ఆగుతుంది.

అక్రమంగా యుద్ధానికి దిగి, శాంతి ఒప్పందానికి రావాలని ఇరాన్‌ను ట్రంప్ బెదిరి స్తున్నారు. ప్రపంచంలోనే ఎదురులేనిదని గప్పాలు కొట్టుకున్న మిలిటరీ హెలికాప్టర్ అపాచేను అది కూల్చేయటంతో గత మూడు రోజులుగా దాడులు, ప్రతిదాడులతో పశ్చి మాసియా దద్దరిల్లుతోంది. అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ బహ్రెయిన్, కువైట్‌లలోని అమెరికా స్థావరాలపై దాడులు చేసింది. తమ దాడి ఆత్మరక్షణ అని అమెరికా చెప్పు కోవటం సిగ్గుచేటు. ట్రంప్ వచ్చాక అమెరికా రక్షణ శాఖ పేరునే యుద్ధశాఖ అని మార్చాక, అందులో 'ఆత్మరక్షణ' ప్రసక్తి ఎక్కడ? అసలు తమ సరిహద్దులు దాటి వేల కిలోమీటర్ల ఆవలనున్న దేశాలపై దాడులు జరుపుతూ, దానికి ఆత్మరక్షణ అని పేరెట్టడం నయవంచన కాదా? వేరేవాళ్లపై యుద్ధానికి దిగుతూ, అందుకు పర్యవసానాలుండరాదని ట్రంప్ అత్యాశకు పోతున్నారు. స్వల్పకాలంలోనే ఇరాన్ కీలక చమురు క్షేత్రాలున్న ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటానని హెచ్చరికలు జారీచేస్తున్నారు. నాలుగో నెలలోకి ప్రవేశించిన ఈ యుద్ధంవల్ల ఇప్పటికే ప్రపంచ దేశాలన్నీ పెను సంక్షోభంలో కూరుకుపోయాయి. అమెరికా, ఇరాన్ పరస్పర దాడులతో ప్రపంచ చమురు మార్కెట్ ఒక్కసారిగా భగ్గుమంది. దాడులకు వెరవకుండా ఇరాన్ దీటైన జవాబివ్వటంతో అమెరికాకు ఎటూ పాలుబోవడం లేదు. నిజంగా ట్రంప్ అంటున్నట్టు ఖర్గ్ ద్వీపం జోలికిపోతే ఇది మరింత వికటించి, పరిస్థితులు ఇంకా క్షీణిస్తాయి. దురదృష్టమేమంటే, అమెరికాకు ఎవరూ నచ్చజెప్పే స్థితి లేదు. పటిష్టమైన వ్యవస్థలున్నాయనుకున్న ఆ దేశంలోనూ ఏ ఒక్కటీ ట్రంప్‌ను నియంత్రించలేకపోతోంది. అక్కడి ప్రజల్లో కదలికవచ్చి, ట్రంప్‌పై ఒత్తిళ్లు పెరగనంతకాలం ప్రపంచం ఇలా బిక్కుబిక్కుమని బతుకీడ్చక తప్పదు.

# 'ఫిఫా'కు అమెరికా గండం!

మరికొన్ని గంటల్లో ప్రపంచవ్యాప్త సాకర్ అభిమానులను 39 రోజులపాటు ఊగించి, శాసించే క్రీడా సంరంభం మొదలుకాబోతోంది. అంతర్జాతీయ ఫుట్‌బాల్ సంఘాల సమాఖ్య(ఫిఫా) నేతృత్వంలో గురువారం అర్ధరాత్రి 12.30 దాటాక (భారత కాలమానం ప్రకారం చెప్పాలంటే శుక్రవారం) ప్రపంచ ప్రసిద్ధ మెక్సికో సిటీ స్టేడియం(ఎస్టాడియో అజకా) వేదికగా మెక్సికో--దక్షిణాఫ్రికా జట్ల మధ్య సాగే తొలి పోరుతో ఈ జాతరకు అంకురార్పణ జరుగుతుంది. 96 యేళ్ల వరల్డ్ కప్ చరిత్రలో ఇలా మూడు దేశాల్లో ఈవెంట్లు నిర్వహించటం ఇదే తొలిసారి. అమెరికా, కెనడా, మెక్సికో 'ఐక్యంగా, ఒక్కటిగా' నినాదంతో కలిసికట్టుగా బిడ్ వేసి గెల్చుకున్నాయి. ఈసారి జట్ల సంఖ్య 32 నుంచి 48కి పెరగటంతో 104 మ్యాచ్‌లు జరుపుతున్నారు. వీటన్నిటినీ ఈ మూడు దేశాల్లోని 16 నగరాల్లో నిర్వహించనుండగా, ఇందులో 78 మ్యాచ్‌లు, కీలక ఈవెంట్లు తమ దగ్గరే ఉండేలా అమెరికా చూసుకుంది. మెక్సికో, కెనడా చెరి 13 నిర్వహిస్తాయి. 'క్రీడలు ప్రపంచాన్ని ఏకం చేస్తాయి... దేశాల మధ్య సరిహద్దులు చెరిపేస్తాయి' అని క్రీడల నిర్వాహకులు తరచు చెప్పేదంతా బడాయి తప్ప నిజం కాదని మళ్లీ రుజువైంది. 'కొత్త బిచ్చగాడు పొద్దెరగడ'న్నట్టు ఈమధ్య శ్వేతజాతి దురహంకారాన్ని ఒళ్లంతా పులుముకుంటున్న అమెరికా, అతిగా వ్యవహరిస్తూ ఈ సంరంభాన్ని నీరుగార్చే పోకడ లకు పోతోంది. ఫిఫా రిఫరీ, సోమాలియా క్రీడాకారుడు ఒమర్ అర్టన్ ఈ సంరంభం కోసం మయామీలో దిగిన వెంటనే ఆయన్ను వెనక్కి పంపింది. ఒమర్‌కు దౌత్య వీసా కూడా ఉంది. అతను 'జాతీయ భద్రత'కు ముప్పు తెస్తాడంటోంది అమెరికా. ఇరాన్ బృందానికి కూడా ఇలాంటి చేదు అనుభవమే ఎదురైంది. అరిజోనాలో శిక్షణ మ్యాచ్‌లు నిర్వహించుకోవాల్సిన ఆ బృందం ఈ కారణంగా మెక్సికోకు మార్చుకోవాల్సి వచ్చింది. మ్యాచ్ జరిగే రోజున వచ్చి వెనుదిరగాలట! ఇలాంటి ఆంక్షలు సహజంగానే ఆటగాళ్ల మానసిక స్థైర్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయి. అమెరికా ఉన్మాదం అక్కడితో ఆగలేదు. మ్యాచ్‌లలో ఇరాన్ అభిమానులుగా వచ్చే వారికి సైతం వీసాలు ఎగ్గొట్టింది. షికాగో విమానాశ్రయంలో దిగిన ఇరాక్ బృందం వైస్ కెప్టెన్ ఆయమాన్ హుస్సేనీని నిర్బంధించి, ఏడుగంటలపాటు ప్రశ్నలతో వేధించి, సోదాలు జరిపి విడిచిపెట్టింది. ఆయనతో వచ్చిన బృందం ఫొటోగ్రాఫర్‌ని వెనక్కి పంపింది. సెనెగల్, మొరాకో, ఉజ్బెకిస్తాన్ బృందాల్ని దుస్తులు విప్పించి నేరగాళ్ల మాదిరిగా పరిగణించారు. 90 మంది మొరాకో అభిమానులకూ ఈ 'మర్యాదే' ఎదురైంది. వారి రాకపై సందేహాలున్నాయట! దక్షిణాఫ్రికా బృందం వీసాల కోసం దరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా ఇంతవరకూ తేల్చలేదు. ఇప్పటికే అమెరికాలో హోటల్ గదులు రిజర్వ్ చేయించుకోవటంతో పలువురికి లక్షల డాలర్లు వృథా అయ్యాయి. చిత్రమేమంటే... ఈ క్రీడాకారులూ, వారి అభిమానుల్లో ఒక్కరంటే ఒక్కరికి కూడా నేరచరిత్ర లేదు. నిజానికి ఉగ్రవాదమంటే వణికే అమెరికా ఈ దేశాలన్నిటిపైనా పలు సందర్భాల్లో దురాక్రమణలకు

# బూత్ స్థాయిలోనే విజయం దాగి ఉంది.. ప్రతి ఓటూ పారదర్శకంగా ఉండాలి..



**శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు ఎంపీ మల్లు రవి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కొల్లాపూర్ నియోజక వర్గంలో బి ఎల్ ఎ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే వంశీ కృష్ణ,ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.ఎన్నికల్లో గెలుపోటములను శాసించేది బూత్ లెవెల్ ఏజెంట్లే. మన అధిష్ఠానం, మన నాయకత్వం ఎంత కష్టపడినా... క్షేత్రస్థాయిలో ఓటును కాపాడే బాధ్యత మీదే.ప్రజాస్వామ్యంలో అత్యంత పవిత్రమైనది 'ఓటు హక్కు'. ఆ ఓటు హక్కును కాపాడటం, దుర్వినియోగం కాకుండా చూడటమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశం.ఈ రోజు మనం ఒక ముఖ్యమైన సంకల్పం తీసుకోవాలి. రాబోయే రోజుల్లో ప్రతి బూత్ పరిధిలో 'ఒక వ్యక్తికి ఒకే ఓటు అనే నినాదాన్ని మనం క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలి చాలా మందికి సొంత గ్రామంలో ఒక ఓటు, హైదరాబాద్ లాంటి పట్టణాల్లో లేదా పక్క ఊరిలో మరొక ఓటు ఉంటోంది. ఈ అక్కడ ఇక్కడ ఓట్లు ఉండటం వల్ల ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతింటుంది.మీ బూత్ పరిధిలోని ఓటర్ల లిస్టును క్షుణ్ణంగా పరిశీలించండి. డబుల్ ఓట్లు ఇటు కొల్లాపూర్ నియోజకవర్గంలోనూ, అటు వేరే ప్రాంతంలోనూ) ఉన్న వారిని గుర్తించండి.ఈయన మా చుట్టం, ఆయన మా బంధువు..ఇక్కడ ఓటు ఉంటే ఏమవుతుందిలే అనే బంధుకరం మొహమాటం బూత్ లెవెల్‌లో అస్సలు పనికిరాదు. చట్టప్రకారం ఒక వ్యక్తి ఎక్కడైతే శాశ్వతంగా నివసిస్తారో, అక్కడ మాత్రమే ఓటు హక్కు ఉండాలి. బంధుత్వాలు, స్నేహాల కోసం దొంగ ఓట్లను లేదా డబుల్ ఓట్లను ప్రోత్సహిస్తే అది నిజాయితీగా ఓటు వేసే సామాన్యుడి హక్కును కాలరాయడమే అవుతుంది. ఎలాంటి మొహమాటం లేకుండా నిబంధనల ప్రకారం అర్హులైన వారికే ఓటు ఉండేలా చూడాలి గ్రామాన్ని వదిలిపెట్టి చాలా ఏళ్లుగా వేరే ప్రాంతాల్లో స్థిరపడిన వారి ఓట్ల వివరాలను సరిచూడాలి.చనిపోయిన వారి పేర్లు ఇంకా ఓటర్ల లిస్టులో కొనసాగకుండా, ఫామ్-7 ద్వారా తగిన ఆధారాలతో వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలి.18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడికి కొత్తగా ఓటు హక్కు వచ్చేలా ఫామ్-6 ద్వారా నమోదు చేయించాలి. ప్రజాస్వామ్యం బ్రతకాలంటే ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలి. అక్కడ ఒక ఓటు, ఇక్కడ ఒక ఓటు వేసి ఎన్నికల తీర్పును తారుమారు చేసే పద్ధతికి స్వస్తి పలకాలి. చుట్టరికాలు, మొహమాటాలు పక్కన పెట్టి ఖచ్చితమైన, నిజాయితీతో కూడిన ఓటర్ల జాబితాను తయారు చేయడమే మన కాంగ్రెస్ సైనికుల ప్రథమ కర్తవ్యం. బూత్ స్థాయిలో మనం చేసే ఈ శ్రమ, రాబోయే విజయానికి పునాది అవుతుంది అని మాట్లాడడం జరిగింది.

# ఆర్థిక పురోగతితోనే బంగారు తెలంగాణ సాధ్యం

**స్థానిక సంస్థల బలోపేతానికి ఫైనాన్స్ ం కమిషన్ సరైన సూచనలు చేయాలి**
**అసిఫ్ అలీ కి జన్మదిన శుభాకాంక్షలు**
**తెలిపిన మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



తెలంగాణ రాష్ట్ర ద్వితీయ ఆర్థిక సంఘం ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మహ్మద్ ఆసిఫ్ అలీకి వారి జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసిఫ్ అలీ భవిష్యత్తులో ప్రజాసేవలో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన రెండవ ఆర్థిక సంఘంపై క్షేత్రస్థాయిలో ఉన్న స్థానిక సంస్థలకు, ముఖ్యంగా గ్రామ పంచాయతీలకు ఎన్నో ఆశలు మరియు అంచనాలు ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించాలన్నా, స్థానిక సంస్థలు బలోపేతం కావాలన్నా ఆర్థిక వనరులు అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ నేపథ్యంలో, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ద్వితీయ ఫైనాన్స్ కమిషన్.. స్థానిక సంస్థల ఆర్థిక స్వయం సమృద్ధికి, నిధుల సరైన కేటాయింపులకు సంబంధించి ప్రభుత్వానికి అత్యంత పటిష్టమైన, సరైన సూచనలు చేయాలని ఆసీఫ్ అలీని, లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి కోరారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు సకాలంలో నేరుగా పంచాయతీల ఖాతాల్లోకి చేరేలా చూడాలని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్యాకేజీలు అందించేలా సిఫార్సు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీల బలోపేతంతోనే రాష్ట్ర ప్రగతి ముడిపడి ఉందని, ఆర్థిక సంఘం సభ్యుడిగా ఆసిఫ్ అలీ స్థానిక సంస్థల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కడ్తాల్ గ్రామ ఉప సర్పంచ్ ఈరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు కడ్తాల్ మండల బీసీ సంఘం మాజీ మండల అధ్యక్షుడు పిప్పళ్ళ వెంకటేష్, గురిగల్ల రామచంద్రయ్య, కందికంటి సుధాకర్ గౌడ్,మూడ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సుంకిరెడ్డి సహకారంతో ఉచిత పోలీస్ శిక్షణ స్టడీ మెటీరియల్ పంపిణీ



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఆమనగల్ మున్సిపాల్టీ లోని ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత పోలీస్ శిక్షణ కేంద్రంలో అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొని అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందజేశారు,ఈ సందర్భంగా గౌరవధ్యక్షుడు అంకిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని,యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉచిత పోలీస్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా, నిపుణులైన అధ్యాపకులతో శిక్షణ,ఉచిత స్టడీ మెటీరియల్, అవసరమైన మార్గదర్శకత్వాన్ని కూడా అందిస్తున్నారని తెలిపారు, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిత్యం యువతకు అండగా నిలుస్తూ, వారి ఉద్యోగ సాధన కోసం ఉపాధి వనరులను సమకూరుస్తు సేవలు అందించడం అభినందనీయమని,గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి కుటుంబాల యువత కూడా పోటీ పరీక్షల్లో విజయం సాధించాలనే ఉద్దేశంతో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో మందికి ఆశాకిరణంగా మారాయని పేర్కొన్నారు,ఉద్యోగం సాధించి జీవితంలో స్థిరపడాలనే లక్ష్యంతో ఉన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో శిక్షణ పొందితే తప్పకుండా విజయాన్ని అందుకోవచ్చని సూచిస్తూ ఈ సందర్భంగా ఆమనగల్ యువతకు ఇంత గొప్ప కార్యక్రమాన్ని అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు, అభ్యర్థులు మాట్లాడుతూ, ఉచిత శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్ అందించడం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు,ఆర్థిక ఇబ్బందుల కారణంగా మెటీరియల్ కూడా సమకూర్చుకోలేని విద్యార్థులకు గొప్ప అవకాశాన్ని సుంకిరెడ్డి అందిస్తున్నారని,యువత కోసం నిరంతరం గొప్ప కార్యక్రమాలు చేపడుతూ తమలాంటి నిరుద్యోగులకు అండగా నిలుస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు,రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,భాస్కర్,కృష్ణ లెక్చరర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన కొంగళ్ళ జంగమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తుర్కపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఙ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంటెస్ట్ సర్పంచ్ ఐలా శేఖర్ గౌడ్, ఉప్పల వెంకటేష్ సైన్యం దారమోని గణేష్, వీరపాకుల నాగరాజు, తిరుపతి , చిటికెల నరసింహ, జనసేన రాజు,సురేష్,దేవేందర్, వెంకటయ్య, నిరంజన్, తిరుపాలు, పరుశురాం, శ్రీమాన్, వెంకటయ్య, మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారకు చెక్కులను అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో, మార్చాల గ్రామానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,మండల అధ్యక్షులు బాల్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు రాహుల్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజామోద్దీన్ , వెంకట చల్మా రెడ్డి,దున్న భాస్కర్, ఆవ తిరుపతి, దున్న రామానుజన్ , మోటపురం రవి, ఫక్రుద్దీన్,మధు కళ్యాణ్,ప్రేమ కుమార్, మహబూబ్ అలీ,కృష్ణయ్య, కంకల మాసయ్య,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం



**ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు తలసాని వెంకట చల్మ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన మోటాపురం సత్తయ్య అనారోగ్యంతో బాధపడుతూ గత వారం రోజుల క్రితం మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు వెంకటచల్మా రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిజామోద్దీన్, మాజీ ఎంపిటిసి జలాల్, జిడిగ రాంరెడ్డి, రామ్ రెడ్డి , వార్డు సభ్యులు యాదయ్య , అనురాధ జంగయ్య గౌడ్ ,సికిందర్ మాజీ వార్డు సభ్యులు వెంకటయ్య, రామంజన్, బాలకిష్టి గౌడ్ ,భాస్కర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వజ్రం, పోలే రవి, రామచంద్రయ్య గౌడ్ డీలర్ రవి,స్వామి ఆంజనేయులు, రవి, మధు కళ్యాణ్, హరికృష్ణ, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం



**ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఊర్కొండ మండలంలోని మాధారం గ్రామానికి చెందిన అంకురి వెంకటమ్మ మరియు చిక్కొండ చంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ మాజీ అధ్యక్షులు ద్యాప నిఖిల్ రెడ్డి మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం అని కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా 5000 చొప్పున మొత్తం 10,000 అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,యువసేన సభ్యులు పాల్గొన్నారు

## ఫైనాన్స్ కమిషన్ సభ్యునికి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రేవంత్ రెడ్డి మిత్ర మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆసిఫ్ హాలీ జన్మదిన వేడుకలు కడ్తల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జులా మహేష్ ఆధ్వర్యంలో పాల్గొని అసిఫ్ ఆలీ కి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన చీపునుంతల గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ మరియు వార్డు సభ్యులు వంగూరి సాయినాథ్ పాల్గొన్నారు

## నిందితుడిని ఎన్కౌంటర్ చేయాలి.

అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:

ఖమ్మంలో మైనర్ బాలికపై లైంగిక దాడికి ప్రయత్నించి ఆత్మహత్యకు ప్రేరేపించిన నిందితుడు మహమ్మద్ గౌస్ ను, వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిందితుడిపై వెంటనే పోక్సో కేస్ నమోదు చేయాలన్నారు.

# మోదీ 12 ఏళ్ల పాలనతో విశ్వవేదికపై భారత్ ప్రతిష్ఠ పెరిగింది

## అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి పథంలో పయనం

## బీజేపీ నేతలు గొట్టిముక్కల సురేష్ రెడ్డి, నరెడ్ల ప్రవీణ్ రెడ్డి




**అగ్ని ధార న్యూస్,(పెద్దపల్లి) :**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాలుగా దేశం అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించి, ప్రపంచ వేదికపై భారత్ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లిందని బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కల సురేష్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి బీజేపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2014లో అవినీతి, విధానపరమైన స్థబ్దతతో ఉన్న దేశాన్ని నేడు ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని అన్నారు. సమీప భవిష్యత్తులో భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. యువత సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా లక్షలాది మంది యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం ద్వారా రక్షణ రంగంలో స్వదేశీ తయారీ పెరిగి, భారత్ ఆయుధాల ఎగుమతి దేశంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం కోట్లాది భారతీయుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని, దేశ సంస్కృతి, సంప్రదాయాలకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త గుర్తింపు లభించిందని అన్నారు. అంతరిక్ష రంగంలో చంద్రయాన్ విజయాలు, గగన్‌యాన్ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో ప్రపంచ దేశాల దృష్టి భారత్ వైపు మళ్లిందని తెలిపారు. దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల విస్తరణ, వందే భారత్ రైళ్ల ప్రారంభం, మెట్రో రైలు వ్యవస్థల అభివృద్ధి, విమానాశ్రయాల విస్తరణతో మౌలిక వసతుల రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ, జల్ జీవన్ మిషన్, పీఎం కిసాన్, ముద్ర యోజన వంటి సంక్షేమ పథకాల ద్వారా పేదలు, రైతులు, మహిళలు, యువతకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుతోందని పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో యూపీఐ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) విధానం ద్వారా అవినీతికి అడ్డుకట్ట పడుతూ ప్రభుత్వ ప్రయోజనాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు చేరుతున్నాయని చెప్పారు. దేశ భద్రత, ఆర్థికాభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతులు, సాంకేతికత, మహిళా సాధికారత, రైతు సంక్షేమం తదితర రంగాల్లో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**అలాగే, "వికసిత భారత్--2047" లక్ష్య సాధనలో ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలని కోరారు.**

ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ శివంగారి సతీష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు అమరాగాని ప్రదీప్ కుమార్, దాడి సంతోష్, కందుల శ్రీనివాస్, బెజ్జంకి దిలీప్, రామగిరి అఖిల్, బుతాగడ్డ రాజ్‌కుమార్, రాజేందర్ రెడ్డి, పెంజర్ల ఐలయ్య, రగుల రాజ్‌కుమార్ తదితర పార్టీ నాయకులు, యువమోర్చ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**లేకపోతే ప్రభుత్వ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం**

**జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు హెచ్చరిక**

**అగ్నిధార న్యూస్, (రామగుండం):**

ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు ప్రభుత్వాన్ని కోరారు. వీరి సేవలపైనే అనేక ప్రభుత్వ కార్యక్రమాలు, కార్యాలయాల నిర్వహణ ఆధారపడి ఉన్నప్పటికీ, వారి సమస్యల పట్ల తగిన స్థాయిలో స్పందన కనిపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనేక శాఖల్లో శాశ్వత ఉద్యోగులతో సమానంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ, నెలల తరబడి వేతనాలు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. సమయానికి జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజా సేవకు ప్రాధాన్యత ఇస్తూ ఉద్యోగులు తమ విధులను నిబద్ధతతో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉద్యోగ భద్రత లేకపోవడం, తక్కువ వేతనాలు, పదోన్నతి అవకాశాలు లేకపోవడం, అధిక పని ఒత్తిడి వంటి సమస్యలతో అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కొన్ని చోట్ల సెలవుల సౌకర్యం కూడా లేకుండా విధులు నిర్వహించాల్సి వస్తోందని అన్నారు. తమ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఉద్యోగులు వివిధ రకాల ఇబ్బందులకు గురవుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని దార మధు ఆరోపించారు. కొందరికి వరుసగా మెమోలు జారీ చేసి అనంతరం సస్పెండ్ చేసే పరిస్థితులు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయాల్లో కొందరు వ్యక్తులు అధికారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, ఇతర ఉద్యోగులపై ప్రతికూల సమాచారం చేరవేస్తున్నారని ఆరోపించారు. అధికారులకు అనుకూలంగా ఉన్న వారికి విధుల విషయంలో సడలింపులు, సెలవుల విషయంలో వెసులుబాట్లు కల్పిస్తుండగా, మిగిలిన వారు వివక్షకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక శాఖల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయడంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని దార మధు అన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం, ఉన్నతాధికారులు గుర్తించి సమయానికి జీతాలు చెల్లించడం, ఉద్యోగ భద్రత కల్పించడం, సంక్షేమ చర్యలు చేపట్టడం అవసరమని సూచించారు. కార్యాలయాల్లో విధులను పక్కనబెట్టి వ్యక్తిగత ప్రయోజనాల కోసం వ్యవహరించే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ ఉద్యోగుల సేవలకు తగిన గుర్తింపు, గౌరవం లభించినప్పుడే ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరుతాయని అభిప్రాయపడ్డారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ప్రభుత్వ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని దార మధు హెచ్చరించారు. వారి సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తే సేవల నాణ్యత తగ్గడంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం క్రమంగా బలహీనపడే పరిస్థితులు ఏర్పడతాయని



పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# అంబేద్కర్ కాలనీ సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభం

## మార్నింగ్ వాక్‌లో కాలనీ సందర్శించిన మేయర్, ఇన్‌చార్జి కలెక్టర్

## పెండింగ్ సమస్యల పరిష్కారానికి హామీ

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

ఎన్టీపీసీ పరిధిలోని 32వ డివిజన్ అంబేద్కర్ కాలనీలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు ప్రారంభించారు. రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, ఇన్‌చార్జి కలెక్టర్ అరుణశ్రీ, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లన్న, 32వ డివిజన్ కార్పొరేటర్ తోట మమత కుమారస్వామి మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కాలనీని సందర్శించి అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. కాలనీ ఆవిర్భావం నుంచి అనేక సమస్యలు పేరుకుపోయినప్పటికీ, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన స్పందన లభించలేదని స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు కాలనీని సందర్శించడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

సందర్శన సందర్భంగా రోడ్లపై చాలా నెలలుగా పడివున్న చెట్లను తొలగించడంతో పాటు, డ్రైనేజీ వ్యవస్థలో పేరుకుపోయిన మట్టిని జేసీబీ యంత్రాల సహాయంతో తొలగించే పనులను చేపట్టారు. కాలనీలో ఇంకా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని మేయర్, ఇన్‌చార్జి కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కాలనీ ప్రజల తరఫున మేయర్ మహంకాళి స్వామికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పెగడపల్లి భవానీ నారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా, కార్పొరేటర్ వెంగళబాబు, యువజన



కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముచకుర్తి రమేష్, విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బంగారపు యాదగిరి గౌడ్, అభిషేక్, దాసరి ఆనంద్, పెగడపల్లి సంతోష్, రత్నం కరుణాకర్, అంబేద్కర్ కాలనీ ప్రజలు, ఎన్టీపీసీ పట్టణ సూపర్వైజర్ సూర్య, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లోనే బడుగులకు న్యాయం



**లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని సర్పంచులు, ఎమ్మార్వో, ఎంపీడీవో మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు మరియు పెండింగ్‌లో ఉన్న పనుల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు తమ గ్రామాలకు సంబంధించిన సమస్యలు, అభివృద్ధి పనుల అవసరాలు మరియు ప్రజల నుంచి వచ్చిన వినతులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటిని ఎమ్మెల్యే శ్రద్ధగా స్వీకరించి, ప్రతి సమస్యను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని తగిన విధంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఘటనలో నిందితుడికి కఠిన శిక్ష విధించాలి: పగిడ్యాల్ బోరు కృష్ణయ్య

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:**



ఖమ్మం జిల్లాలో మైనర్ బాలికపై లైంగిక దాడికి ప్రయత్నించి ఆమె ఆత్మహత్యకు ప్రేరేపించిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య తెలిపారు. ఈ ఘటనకు బాధ్యుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మహమ్మద్ గౌస్‌ను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో కృష్ణయ్య మాట్లాడుతూ, బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, దాడులు సమాజానికి మచ్చగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్ బాలికపై జరిగిన ఈ ఘటన అత్యంత దారుణమైందని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని, వారికి న్యాయం జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. నిందితుడిపై వెంటనే పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి వేగవంతమైన దర్యాప్తు నిర్వహించాలని, కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించి కఠిన శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని మరియు పోలీసు అధికారులను కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మహిళలు, బాలికల భద్రతకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు అంబేద్కర్ సంఘం పోరాటం కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు. మహిళలపై, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన డా. దుర్గం నగేష్



**విజయ్ -- సుజాత దంపతులకు వివాహ శుభాకాంక్షలు**

**అగ్ని ధార న్యూస్ ,(మంచిర్యాల):**

మంచిర్యాల జిల్లా ఊరు శ్రీరాంపూర్ కు చెందిన కామెర రాజ్యం -(లేట్) దంపతుల కుమారుడు విజయ్ -- సుజాత వివాహ వేడుకలు బొక్కలగుట్ట గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సమత సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సమత ఫౌండేషన్ చైర్మన్ డా. దుర్గం నగేష్ తమ సభ్యుడు రామటంకి విశ్వనాథ ప్రతాప్ తో కలిసి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం ఆనందమయంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. పరస్పర ప్రేమాభిమానాలు, అవగాహనతో కుటుంబ విలువలను కాపాడుకుంటూ సమాజానికి ఆదర్శప్రాయమైన దంపతులుగా ఎదగాలని సూచించారు. వివాహం అనేది రెండు మనసులను, రెండు కుటుంబాలను కలిపే పవిత్ర బంధమని ఆయన పేర్కొన్నారు. జీవితంలోని ప్రతి సందర్భంలో ఒకరికొకరు అండగా నిలుస్తూ ముందుకు సాగాలని నూతన దంపతులకు సూచించారు. ఈ వివాహ వేడుకల్లో బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# ఘనంగా ఫైనాన్స్ కమిషన్ సభ్యులు జన్మదిన వేడుకలు

**కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించిన రేవంత్ మిత్ర మండలి సభ్యులు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రేవంత్ మిత్ర మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు అసిఫ్ ఆలీ జన్మదిన వేడుకలను కడ్తాల్ పట్టణ కేంద్రాలలో అభిమానులు నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు అసిఫ్ ఆలీ జన్మదిన వేడుకలను కడ్తాల్ పట్టణ కేంద్రాలలో నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్ మరియు రేవంత్ రెడ్డి మిత్ర మండలి సభ్యులు పాల్గొని ఏర్పాటు చేసిన కేట్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని సంబరాలు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలోనీ ఆవరణలో చెట్టు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో, తలకొండ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుజ్జులా మహేష్, స్థానిక సర్పంచ్ భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, గుర్రం కేశవులు, చిపునుశీతల సర్పంచ్ లక్ష్మమ్మ, తిరుపతి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి మిత్ర మండలి సభ్యులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గంజాయి ముఠాలపై ఉక్కుపాదం

**రూ.1.00 కోట్ల విలువైన 200.465 కిలోల గంజాయి ధ్వంసం**
**విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవు: సీపీ అంబర్ కిషోర్**

అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):

గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన 53 కేసులకు సంబంధించి నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న 200.465 కిలోల గంజాయిని ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కోర్టు అనుమతితో ధ్వంసం చేసినట్లు వెల్లడించారు.



శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, న్యాయాధికారుల సమక్షంలో కేసు ప్రాపర్టీ నుంచి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) పరీక్షల కోసం నమూనాలు సేకరించిన అనంతరం మిగిలిన గంజాయిని కమిషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ఈదులగట్టెపల్లి గ్రామంలోని వెంకటరమణ ఇన్‌సినిరేటర్స్‌లో దహనం చేసినట్లు తెలిపారు. మొత్తం 53 కేసులకు సంబంధించిన 200.465 కిలోల ఎండు గంజాయితో పాటు 34 గంజాయి మొక్కలను కూడా ఇన్‌సినిరేషన్ ప్రక్రియ ద్వారా ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ధ్వంసం చేసిన గంజాయి, గంజాయి మొక్కల మొత్తం విలువ రూ. 1,00,23,250 ఉంటుందని వెల్లడించారు. ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల నిర్మూలనపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటోందని సీపీ తెలిపారు. ఎన్‌డీపీఎస్ చట్టంలోని నిబంధనల మేరకు నమోదైన కేసుల్లో స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలను ధ్వంసం చేయడం జరుగుతోందన్నారు. అక్రమార్జన కోసం గంజాయి సాగు, సరఫరా, రవాణా, విక్రయాలకు పాల్పడుతూ యువతను మత్తుకు బానిసలుగా మారుస్తున్న వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు స్థానిక పోలీసులు, స్పెషల్ డ్రగ్ కంట్రోల్ టీమ్స్, నార్కోటిక్ విభాగం సిబ్బంది విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయించినా, రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి విక్రయించే లేదా సేవించే వారి వివరాలను పోలీసులకు అందిస్తే సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసలై వాటిని సేవించే వారిపైనా చట్టపరమైన కేసులు నమోదు చేయడంతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్ అమలు చేసి జైలుకు పంపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, జైపూర్ ఏసీపీ ఎ. వెంకటేశ్వర్లు, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ బాబురావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం..
## ఫిట్‌గా ఉంటేనే విధుల్లో రాణింపు



**పోలీసుల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి**
**పరేడ్‌లో పాల్గొన్న సిబ్బందిని అభినందించిన సీపీ అంబర్ కిషోర్**

అగ్నిధార న్యూస్ ,( రామగుండం):

పోలీసు శాఖలో విధుల నిర్వహణకు శారీరక దారుఢ్యం అత్యంత ముఖ్యమని, ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం అర్మ్‌డ్ సిబ్బందికి వారాంత పరేడ్ నిర్వహించారు. అడ్మిన్ ఆర్ఐ శేఖర్ కమాండర్‌గా వ్యవహరించిన ఈ పరేడ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన సీపీ అంబర్ కిషోర్ ఝా గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సిబ్బంది ప్రదర్శనను పరిశీలించి పలు సూచనలు చేశారు. పరేడ్ అనంతరం సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, నిత్య విధులతో పాటు ఎన్నికల విధుల్లోనూ కష్టపడి పనిచేసిన పోలీసు సిబ్బందిని అభినందించారు. సుమారు వంద మంది సిబ్బంది పాల్గొని పరేడ్‌ను విజయవంతంగా నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. పోలీసు ఉద్యోగంలో ఆరోగ్యం, శారీరక సామర్థ్యమే ప్రధాన బలమని పేర్కొన్న సీపీ, ఫిట్‌గా ఉంటేనే ఏ బాధ్యతనైనా సమర్థవంతంగా నిర్వర్తించగలమన్నారు. ఆహారపు అలవాట్లు, విశ్రాంతి, నిత్య వ్యాయామంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ కోసం కమిషనరేట్ పరిధిలో తరచూ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, త్వరలో మరో మెగా మెడికల్ క్యాంపును కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వివిధ వైద్య నిపుణుల సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి సిబ్బందికి మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది పరేడ్‌లో చురుకుగా పాల్గొనడాన్ని అభినందించిన ఆయన, పోలీసు యూనిఫాంలో ఉన్న ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, బాధ్యతలు, అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పురుషులు, మహిళలు సమానంగా పనిచేస్తూ శాఖ ప్రతిష్ఠను పెంచాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మహిళా పోలీసుల కోసం ప్రత్యేక ప్లాటూన్ల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నామని వెల్లడించారు. సిబ్బంది మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండటం వల్ల ఫిట్‌నెస్, పనితీరు, టర్నౌట్ మరింత మెరుగుపడుతాయని పేర్కొన్నారు. పరేడ్‌లో కొన్ని సాంకేతిక అంశాల్లో సమన్వయం మెరుగుపర్చాల్సిన అవసరం ఉన్నప్పటికీ, మొత్తం ప్రదర్శన సంతృప్తికరంగా ఉందని కమిషనర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు దామోదర్, శేఖర్, మల్లేష్, రమేష్, ఆర్ఎస్ఐలు ప్రవీణ్ కుమార్, వెంకట్, శివ, పోచలింగం తదితర అర్మ్‌డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫైనాన్స్ కమిషన్ సభ్యులు అసిఫ్ ఆలీ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన మిత్ర మండలి సభ్యులు కాంగ్రెస్ నాయకులు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రేవంత్ మిత్ర మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జన్మదిన వేడుకలు కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ఇంటి ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో,జిల్ల అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,గుర్రం కేశవులు వివిధ గ్రామాల సర్పంచులు బిక్షపతి, చీపునుంతల సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న, తిరుపతి , రేవంత్ మిత్రమండలి సభ్యులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## క్రికెట్ ఆడిన మల్లారెడ్డి

**హైదరాబాద్ :** మేడ్చల్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మాజీ మంత్రి మల్లారెడ్డి సరికొత్త అడుగులు వేశారు. స్థానిక విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కొత్త విద్యా సంస్థలను ఆయన ప్రారంభించారు. మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్, మల్లారెడ్డి పాఠశాల బ్రాంచ్‌లను మల్లారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి సరదాగా గడిపారు. వారితో క్రికెట్ ఆడి, అక్కడి వాతావరణంలో ఉత్సాహాన్ని నింపారు.

## అర్ద శాస్త్రంలో డాక్టరేట్



అగ్నిధారన్యూస్ పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ కు చెందిన పడాల శ్రీనివాస్ గౌడ్ శాతవాహన యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందారు. ఆయన శాతవాహన యూనివర్సిటీ లో ప్రొఫెసర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఎకనామిక్స్ విభాగంలో సోషియో -ఎకనామిక్ కండిషన్స్ ఆఫ్ అగ్రికల్చరల్ లేబర్స్ ఆఫ్ పెద్దపల్లి డిస్టిక్ ఇన్ తెలంగాణ స్టేట్ మీద రీసెర్చ్ చేశారు. దీనిపై సమగ్ర అంశాలను క్రోడీకరించిన ఆయనకు శాతవాహన యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ప్రదానం చేశారు. కాగా శ్రీనివాస్ ఉన్నత విద్యాభ్యాసం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఇండియన్ మిషన్ హై స్కూల్ లో జరుగగా, ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్తి చేశారు. ఆయనకు డాక్టరేట్ రావడం పట్ల స్నేహితులు, పలువురు అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు పూర్తి సహకారం అందించిన శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ వరప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ దీపాంజలికి వీడ్కోలు



అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

ఇటిక్యాల గ్రామ సర్పంచ్ దీన రాజలింగం అధ్యక్షతన ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ దీపాంజలి వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా గ్రామ సర్పంచ్ దీన రాజలింగం మాట్లాడుతూ దీపాంజలి చేసిన సామాజిక సేవలు ఇటిక్యాల గ్రామ ప్రజలు ఎల్లవేళలా గుర్తు చేసుకుంటూ భవిష్యత్తులో తమ సేవలు ఇటిక్యాల గ్రామానికి ముఖ్యం అని కొనియాడారు. గ్రామంలో తమతో బంధం 6 నెలలు అయిన జీవితకాలం గుర్తుచేసుకునేల పని చేశారని కొనియాడారు. అలాగే గ్రామానికి నూతనంగా విచ్చేసినటువంటి డాక్టర్ కేదారి కి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ మాజీ ఎంపిటిసి అయూబ్ ఆశ వర్కర్లు గ్రామ ప్రభుత్వ ఉద్యోగులు గ్రామ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచులు ఛలో హైదరాబాద్ 25ను విజయవంతం చేయాలి

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

జగదేవపూర్ లో 25న ఛలో హైద్రాబాద్ లో జరగబోయే ఉపసర్పంచ్ చెక్ రద్దు ధర్నా గురించి జగదేవపూర్ మండల పోరం సమావేశం ఏర్పాటు చేసుకోడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉప సర్పంచులకు విలువనిచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఉప సర్పంచులను చిన్న చూపు చూస్తుందని గ్రామాల్లో ఉప సర్పంచులు అంటే విలువలు కోల్పోయియే విధంగా చేస్తుందని అన్నారు. ఈ సమావేశం లో తెలంగాణ ఉపసర్పంచ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ గౌడ్ సిద్దిపేట జిల్లా కో కన్వీనర్ డి ప్రవీణ్ గౌడ్ జగదేవపూర్ మండల పోరం అధ్యక్షులు కే స్వామి ఉపాధ్యక్షులు పి బాబు యన్ రాజకుమార్ పి రామచంద్రం ఎస్ . రాజు యల్ .కర్ణాకర్, నరేష్ మల్లికార్జున రెడ్డీ కొడవెల్లి స్వామి ఉపసర్పంజిలందరు తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన కొంగళ్ళ జంగమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తుర్కపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంటెస్ట్ సర్పంచ్ ఐలా శేఖర్ గౌడ్, ఉప్పల వెంకటేష్ సైన్యం దారమోని గణేష్, వీరపాకుల నాగరాజు, తిరుపతి , చిటికెల నరసింహా, జనసేన రాజు,సురేష్,దేవేందర్, వెంకటయ్య, నిరంజన్, తిరుపాలు, పరుశురాం, శ్రీమాన్, వెంకటయ్య, మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కౌన్సిలర్ లలిత శ్రీకాంత్ రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణంలోని పారిశుద్ధ కార్మికుడిగా పనిచేసిన కొప్పు లక్ష్మయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ చిమ్మూల లలిత శ్రీకాంత్ రెడ్డి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అలాగే వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్య క్రమంలో కౌన్సిలర్ మబ్బు రామరాజు చిత్తరి ఎల్లమ్మ శ్రీను మాజీ కౌన్సిలర్ నేరటి చిన్న శేఖర్ పార్శ రాములు కరణ్ రెహమాన్ చిరంజీవి తదితరులు ఉన్నారు

## ఆర్యవైశ్య మహాసభలో ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము

**అభినందించి సన్మానించిన ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

హైదరాబాద్ చంపాపేటలోని సామ సరస్వతి గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ పదవీ ప్రమాణస్వీకారం మరియు ఇటీవల జరిగిన మున్సిపల్, పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధులకు మాజీ మంత్రి టీజీ వెంకటేష్ సమక్షంలో అభినందన సత్కారం నిర్వహించారు. ఈ వేడుకలకు ఆమనగల్లు పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అధ్వర్యంలో పాపిశెట్టి రాము ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్యుల విద్య, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాల కోసం తమ వంతు కృషి చేయాలని, యువతకు మార్గదర్శకంగా ఉండాలని, సమాజంలో ఐక్యతను పెంపొందిస్తూ సేవా కార్యక్రమాలను విస్తరించాలని సూచించినట్లు పాపిశెట్టి రాము తెలిపారు.

## ప్రహరీ గోడ నిర్మించాలి



అగ్నిధార న్యూస్ కమన్పూర్

శుక్రవారం గుండారం గ్రామంలోని జూనియర్ కళాశాల చుట్టూ ప్రహరీ గోడ వలన అక్కడ ఉన్న పెద్దమ్మ దేవాలయం వద్ద ఇరుకుగా అవుతుండడంతో ఆ ప్రహరీ గోడను కొంచెం కాలేజీ గోడ దగ్గర జరిపి కట్టుకోగలరని జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సుధాకర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండారం గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు, ఉప సర్పంచ్ అంబిర్ రాజేందర్, వార్డ్ మెంబర్ పిడుగు సదయ్య,మత్స్య సహకార సంఘ అధ్యక్షులు కందుల ఓదెలు, డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్, మాజీ పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ జంగిలి కనకయ్య, పిడుగు స్వామి, కందుల మారుతి తదితరులు పాల్గొన్నారు.

## సేవలకు గుర్తింపు....!

**పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్ కి సన్మానం.**

అగ్నిధారన్యూస్ పెద్దపల్లి



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా సేవలందిస్తున్న డా. శ్రీధర్ ఇటీవల జరిగిన సాధారణ బదిలీల లో భాగంగా సుల్తానాబాద్ సీఎస్‌సీకి బదిలీ అయ్యారు. , పెద్దపల్లి జిల్లాలో ఆయన అందించిన విశిష్ట వైద్య సేవలు, ప్రజలతో పాటు ఉద్యోగ వర్గాల్లో సంపాదించుకున్న మంచి పేరు, పరిపాలనా నైపుణ్యాలను దృష్టిలో ఉంచుకొని ఆయన బదిలీని రద్దు చేస్తూ తిరిగి పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమించడం జరిగింది. పెద్దపల్లి టీఎన్జీవో ప్రెసిడెంట్ బొంకూరి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా డా. శ్రీధర్ తన పునర్నియామకానికి సహకరించిన పెద్దపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ విజయరామణా రావుకి, అలాగే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్షకి, మున్సిపల్ చైర్మన్ నుగిళ్ల మల్లయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్,జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి సూపరింటెండెంట్ శ్రీధర్ ని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. శ్రీధర్ జిల్లాలో వైద్య రంగ అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన సహకారంతో జిల్లా ఆసుపత్రి మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

## ఖమ్మం బాధితురాలని పరామర్శించిన హరీష్

**హైదరాబాద్ :** తెలంగాణలోని ఖమ్మం పట్టణంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన అమానుష దాడి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. బాలికపై లైంగిక దాడికి యత్నించి, ఆమెను ఒక అపార్ట్‌మెంట్ మూడో అంతస్తు నుంచి కిందకు తోసేసిన ఈ ఘటనపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ప్రమాదంలో వెన్నెముక, పక్కటెముకలు, చేతులకు తీవ్ర గాయాలైన బాధితురాలు ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. వివరాల్లోకి వెళితే.. జూన్ 6న ఖమ్మంలోని రాపర్తి నగర్‌లో ఈ దారుణం చోటుచేసుకుంది. అదే అపార్ట్‌మెంట్‌లో కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న మహమ్మద్ గౌస్, వాచ్‌మెన్ కుమార్తె అయిన సదరు బాలికను పైఅంతస్తులోకి తీసుకెళ్లి లైంగిక దాడికి యత్నించాడు. బాలిక ప్రతిఘటిస్తూ కేకలు వేయడంతో, నిందితుడు ఆమెను భవనం పైనుంచి కిందకు తోసేశాడు. మొదట ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా భావించిన కుటుంబ సభ్యులు, బాలిక స్పృహలోకి వచ్చిన తర్వాత అసలు విషయం చెప్పడంతోగ్భ్రాంతికి గురయ్యారు.

# సిబ్బంది సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్

**విధుల్లో నిర్లక్ష్యం వద్దు.. సమన్వయంతో పనిచేయాలి**

**ప్రతి శనివారం సిబ్బందిని కలుస్తాం: సీపీ అంబర్ కిషోర్**



**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

పోలీస్ సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి శనివారం కమిషనరేట్‌లో సిబ్బందిని కలిసి వారి సమస్యలు తెలుసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. శుక్రవారం కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌లో ఏఆర్ సిబ్బంది, అధికారుల కోసం పోలీస్ దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీపీ అంబర్ కిషోర్ ఝూ, ఏఆర్ పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి వారి వృత్తిపరమైన అనుభవాలు, సమస్యలు, వినతులను ఒక్కొక్కరిగా అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దర్బార్‌లో సమస్యలను చెప్పేందుకు ఇబ్బందిగా భావిస్తే నేరుగా కార్యాలయానికి వచ్చి తనను కలవవచ్చని సూచించారు. మనమంతా ఒక కుటుంబమని, సమన్వయంతో, క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వర్తించడం ద్వారా రామగుండం కమిషనరేట్‌కు, తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచి ప్రవర్తనతో విధులు నిర్వర్తించినప్పుడు అధికారులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించినా, చెడు వ్యసనాలు, చెడు స్నేహాలకు అలవాటు పడి పోలీస్ శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ప్రవర్తించినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ యూనిఫామ్‌పై గౌరవం ఉంటే చట్టవ్యతిరేక కార్యకలాపాల వైపు ఆలోచనలు రావని అన్నారు. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. తద్వారా మానసిక, శారీరక ఒత్తిళ్లను అధిగమించవచ్చని తెలిపారు. కుటుంబ సభ్యులు, పిల్లలతో సమయం గడపాలని, వ్యక్తిగత కారణాలతో ఏర్పడే మానసిక ఒత్తిళ్లు ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రతి శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పనిచేసే సిబ్బందిని కలుస్తామని, ఏవైనా సమస్యలు లేదా వినతులు ఉంటే నేరుగా కార్యాలయానికి వచ్చి తెలియజేయవచ్చని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, శేఖర్, సంపత్, ఆర్ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## గౌలిపురలో రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్

**హైదరాబాద్ :** గౌలిపురా లోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్, మిత్రా క్లబ్ లో తేదీ 13 జూన్, 14 జూన్ 2026 (రెండు రోజుల పాటు) రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి మిత్రా వారియర్స్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో 15 సంవత్సరాల లోపు బాల బాలికలు పాల్గొంటారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర స్థాయి 15 సంవత్సరాల లోపు క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటారు. మిత్ర వారియర్స్ బాక్సింగ్ క్లబ్ నిర్వాహకులు బి ఉదయ్ కుమార్, మహేష్ బాబు, భుజేందర్ బాబు, సందేశ్ సింగ్, ప్రేమ్ రాజ్ తదితరుల పర్యవేక్షణలో ఛాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి. ఈ ఛాంపియన్ షిప్ పోటీలను తిలకించడానికి పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల అధికారులు, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులు నిర్వాహకులు పలువురు సంఘ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొననున్నారు. గౌలిపురా లోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్, మిత్రా క్లబ్ లో తేదీ 13 జూన్ మరియు 14 జూన్ 2026 (రెండు రోజుల పాటు) రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి మిత్రా వారియర్స్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో 15 సంవత్సరాల లోపు బాల బాలికలు పాల్గొంటారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర స్థాయి 15 సంవత్సరాల లోపు క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటారు. మిత్ర వారియర్స్ బాక్సింగ్ క్లబ్ నిర్వాహకులు బి ఉదయ్ కుమార్, మహేష్ బాబు, భుజేందర్ బాబు, సందేశ్ సింగ్, ప్రేమ్ రాజ్ తదితరుల పర్యవేక్షణలో ఛాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి. ఈ ఛాంపియన్ షిప్ పోటీలను తిలకించడానికి పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల అధికారులు, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులు నిర్వాహకులు పలువురు సంఘ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొననున్నారు. గౌలిపురా లోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్, మిత్రా క్లబ్ లో తేదీ 13 జూన్ మరియు 14 జూన్ 2026 (రెండు రోజుల పాటు) రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి మిత్రా వారియర్స్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో 15 సంవత్సరాల లోపు బాల బాలికలు పాల్గొంటారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర స్థాయి 15 సంవత్సరాల లోపు క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటారు. మిత్ర వారియర్స్ బాక్సింగ్ క్లబ్ నిర్వాహకులు బి ఉదయ్ కుమార్, మహేష్ బాబు, భుజేందర్ బాబు, సందేశ్ సింగ్, ప్రేమ్ రాజ్ తదితరుల పర్యవేక్షణలో ఛాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి. ఈ ఛాంపియన్ షిప్ పోటీలను తిలకించడానికి పలువురు ప్రజా ప్రతినిధులు,

# ప్రభుత్వ భూముల ఆక్రమణ చట్ట విరుద్ధం

**సమస్యలధిగమిస్తూ కొనుగోలు పూర్తి చేశాం**

**రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి...**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**యాసంగి 2025-26లో 59,342 మంది రైతుల నుంచి 4.35 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు.**

**అర్హులైన ఒక్క ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు.**

**మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, జూన్ 12:**

పెద్దపల్లి జిల్లాలో ఎప్పుడు లేని విధంగా రికార్డు స్థాయిలో వరి మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు శుక్రవారం సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ)లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ధాన్యం కొనుగోళ్లు, మొక్కజొన్న కొనుగోళ్లు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్), మట్టి రవాణా, ప్రభుత్వ భూముల పరిరక్షణ, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ల (ఏటీసీ) ప్రవేశాలపై ప్రెస్ మీట్ లో వివరించారు. యాసంగి 2025-26 సీజన్‌కు సంబంధించి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను గురువారం వరకు వంద శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో 6000 మంది రైతుల నుంచి 4.35 లక్షల మెట్రిక్ టన్నుల వరిని కొనుగోలు చేశామన్నారు. రూ.1,031 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించామని చెప్పారు. రైతులకు చెల్లించాల్సిన మొత్తంలో శుక్రవారం వరకు 93 శాతం చెల్లింపులు పూర్తిచేసినట్లు తెలిపారు. గత పదేళ్లలో ఇదే అత్యధిక వరి కొనుగోలు అని పేర్కొంటూ, 2024-25 యాసంగి సీజన్‌లో 4.01 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు జరగగా, ఈసారి 4.35 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకున్నట్లు తెలిపారు. సీఎంఆర్ బియ్యం సరఫరాలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు డిఫాల్ట్‌లో ఉన్న 10 రైస్ మిల్లులకు బకాయిలు చెల్లించి, బ్యాంకు గ్యారంటీ సమర్పించిన అనంతరం ధాన్యం కేటాయించినట్లు తెలిపారు. ధాన్యం రవాణాకు రోజుకు సుమారు 600 వాహనాలను వినియోగించామని, మొత్తం 1.15 కోట్ల గన్నీ సంచులు ఉపయోగించినట్లు తెలిపారు. జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో 18,191 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని, తొమ్మిది కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 26 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసినట్లు తెలిపారు. రూ.63.40 కోట్ల విలువైన మొక్కజొన్న కొనుగోలు చేసామన్నారు. ఇప్పటికే రూ.14.84 కోట్ల చెల్లింపులు చేసినట్లు చెప్పారు. మొక్కజొన్న నిల్వ కోసం 29 వేల మెట్రిక్ టన్నుల స్థలాన్ని గుర్తించామని తెలిపారు. రికార్డు స్థాయిలో కొనుగోళ్లు జరిగినప్పటికీ పలు సవాళ్లు ఎదురయ్యాయని కలెక్టర్ తెలిపారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల కారణంగా హమాలీల కొరత, అదే సమయంలో యూరియా నిల్వలు రావడం, ఎఫ్‌సీఐ గోదాముల్లో కార్మికుల కొరత వంటి సమస్యలను అధిగమించి కొనుగోళ్లు విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. రైతులకు ఎక్కడా కోతలు పడకుండా చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. మంథని ప్రాంతంలో మహారాష్ట్ర నుంచి వచ్చిన మూడు లారీలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. సంబంధిత కొనుగోలు కేంద్రాలపై విచారణ కొనసాగుతోందని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. తదుపరి నుంచి ఆయా కేంద్రాల్లో మార్పులు చేపడతామని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కొత్త ప్రక్రియ కాదని, 2002లో చివరిసారిగా నిర్వహించగా ప్రస్తుతం స్వాతంత్ర్యం అనంతరం ఎనిమిదోసారి ఈ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఓటర్లలో సుమారు 80 శాతం మందిని 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేస్తున్నామని, ఇంకా 1.80 లక్షల మంది ఓటర్ల వివరాల పరిశీలన మిగిలి ఉందన్నారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు సేకరిస్తారని, అవసరమైన ఆధారాలను జతచేసి సమర్పించాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి బుధవారం ఈఆర్వో స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తూ మొత్తం ప్రక్రియను పారదర్శకంగా కొనసాగిస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఇటుక బట్టీలకు ఎనిమిది చెరువుల నుంచి 13,250 ట్రిప్పుల మట్టి రవాణాకు అనుమతులు ఇచ్చామని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా వసూలు చేసిన రుసుమును పెద్దపల్లి జిల్లాలోని ఆయా ప్రాంతాల అభివృద్ధి పనులకు వినియోగిస్తామని చెప్పారు. రైతులు వ్యవసాయ అవసరాల కోసం ఉచితంగా మట్టిని వినియోగిం చుకోవచ్చని తెలిపారు. మట్టి దుర్వినియోగం జరగకుండా పటిష్టమైన వ్యవస్థను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ధర్మారం మండలం బొమ్మారెడ్డిపల్లిలో 72 ఎకరాల ప్రభుత్వ భూమిని, నరసింగాపూర్‌లో 48 ఎకరాల భూమిని ఆక్రమణల నుంచి విముక్తం చేసినట్లు తెలిపారు. ముత్తారం ప్రాంతంలో భూముల స్వాధీనం కోసం చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ఎవరూ ఆక్రమించవద్దని, ఆక్రమణలను తప్పనిసరిగా తొలగిస్తామని హెచ్చరించారు. పెద్దపల్లి, రామగుండం ఏటీసీలలో ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు జూన్ 30 చివరి తేదీగా నిర్ణయించినట్లు చెప్పారు. గతంలో ఈ కోర్సుల ద్వారా అనేక మంది విద్యార్థులు మంచి ఉద్యోగ అవకాశాలు పొందారని తెలిపారు. మంథనిలో మరో ఏటీసీకి అనుమతి లభించిందని, భూమి కేటాయింపు పూర్తై త్వరలో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com